## రాష్ట్ర సంపదను ప్రజలకు అందకుండా పాలకులు దోచుకుంటున్నారు: భట్టి విక్రమార్క



2లో...


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 29, జూన్ 2023 | 16 పేజీలు


# తొలి ఏకాదశి నిర్వహణకు ఏర్పాట్లు

- విష్ణుమూర్తికి ప్రీతికరమైన రోజు
- ఉపవాస దీక్షల ఆచరణ
- జాగరణ చేయనున్న భక్తులు
- పేలాల పిండికి ప్రాధాన్యత

**ప్రభాతవార్త, సూర్యాపేట :** ఏరు ముందా ఏకాశి ముందా అని అంటుంటారు. ఈ సంవత్సరం ఏకాశి ముందు వచ్చిందనడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు. తొలకరి వర్షాలు మామూలుగా పడుతున్నాయి. చెరువులు, వాగులు, వంకలు నిండి పొంగి పొర్లేంత వర్షాలు కురవలేదు. ఈ నేపథ్యంలో నేడు తొలి ఏకాదశి పర్వదినాన్ని ప్రతి ఒక్కరు జరుపుకోనున్నారు. ఏరు కోసం ఎదురుచూస్తూ ఉంటే తొలి ఏకాదశి ఆగదు కదా అని సాంప్రదాయాలు, ఆచారాల ప్రకారం తొలి ఏకాదశి వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఆలయాలను ముస్తాబు చేశారు. ఆలయాల్లో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. తెలుగు నూతన సంవత్సరాదిలో తొలి పండుగ కావడంతో భక్తిశ్రద్ధలతో జరుపుకోనున్నారు. హిందూ సంప్రదాయంలో అత్యంత ప్రాధాన్యత ఉన్న పండుగ. తెలుగు సంవత్సరంలో అన్ని పండగలను వెంట పెట్టుకొచ్చే తొలి ఏకాదశికి ఎంతో విశిష్టత



2లో...

## తల్లి ఇద్దరు పిల్లలు ఆత్మహత్య

తల్లి చేసిన తప్పిదంతో చిన్నారులు బలి

కన్నీంటి వీడ్కోలు మధ్య ముగిసిన రాజేశ్వరీ, ఇద్దరు పిల్లల అంత్యక్రియలు

2లో...






# నేడే కెటిఆర్ సభ

**నియోజకవర్గ అభివృద్ధిపై ప్రజలు ఎదురుచూపులు**

**మంత్రి రాకతో ఆనందంలో కార్యకర్తలు**



**తిరుమలగిరి, ప్రభాతవార్త :** ఐటి మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ సభ నేడు తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలో నిర్వహించనున్నారు. ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడి ఎట్టకేలకు నేడు నిర్వహిస్తున్నారు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటి మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఈ సభ నిర్వహించడం నియోజకవర్గంపై వరాల జల్లు కురిపిస్తారేమో ప్రజలంతా ఆశతో ఉన్నారు. తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలో 20 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి అనంతరం భారీ బహిరంగ సభలో మంత్రి కెటిఆర్

2లో...




## తొలి ఏకాదశి నిర్వహణకు ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి

ఉంది. ఆషాఢ శుద్ధ ఏకాదశిని తొలి ఏకాదశి అంటారు. సంవత్సరంలో వచ్చే 24 ఏకాదశులు ఏదో ఒక ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ఏకాదశి అంటే 11 అని అర్థం. ఆషాఢ మాస ఏకాదశి తొలి ఏకాదశిగా జరుపుకుంటారు. దీనినే శయన ఏకాదశి, ప్రథమ ఏకాదశి, హరివాసరము అని కూడా పేర్కొంటారు. ఉత్తర దిశగా ఉన్న సూర్యుడు నేడు దక్షిణ దిశకు వాలుతున్నట్లు కనిపిస్తారు. చాతుర్మాస్య వ్రతం కూడా జరుపుకుంటారు. గో పద్మ వ్రతాన్ని ఆచరిస్తారు. ఏకాదశి వ్రత మహత్యాన్ని పురాణాల్లో పేర్కొన్నారు. ఏకాదశి రోజు సూర్యోదయానికి ముందు కాలకృత్యాలు తీర్చుకుని శ్రీహరిని పూజిస్తారు. ఉపవాస దీక్షలను ఆచరిస్తారు. జాగరణ చేస్తారు. పలుచోట్ల అన్నదానాలు కూడా చేపడతారు. ఏకాదశి రోజు శ్రీహరిని నిష్ఠతో పూజించాలి. పసుపు, కుంకుమలు, పుష్పాలతో అలంకరించాలి. స్వీటును నైవేద్యంగా సమర్పిస్తారు. అష్టకష్టాలతో తలమునకలవుతున్న మానవ జాతిని ఉద్ధరించడానికి సాక్షాత్తు శ్రీహరే ఈ ఏకాదశిని ఏర్పాటు చేశాడని వ్రతాన్ని నియమ నిష్ఠలతో ఆచరిస్తే సమస్యల నుండి విముక్తి పొందుతారని మరణానంతరం వైకుంఠ ప్రాప్తి లభిస్తుందని పద్మ పురాణంలో పేర్కొన్నట్లు చెబుతుంటారు. ఏకాదశికి సంబంధించి పురాణాల్లో ఎన్నో కథలు ఉన్నాయి. కాలజంగుడు అనే రాక్షసుని కుమారుడు మురాసురసునితో యుద్ధంలో గెలవలేక అలసిపోయిన విష్ణువు తన సంకల్పంతో తన శరీరం నుండి ఒక కన్యకను జనింపజేస్తాడు. ఆమెను ఏకాదశి అని పిలుస్తారు. విష్ణుమూర్తిని మూడు రకాల కోరికలు కోరింది. అన్ని తిథుల్లో కంటే ప్రముఖంగా ఉండి అందరితో పూజలందుకోవాలి. ఈ తిథి యందు భక్తితో పూజించి ఉపవాస దీక్షలు ఆచరించిన వారికి మోక్షం లభించాలి. సదా మీకు ప్రియంగా ఉండాలని కోరినట్లు పురాణ కథలు పేర్కొంటున్నాయి. ఏకాదశి రోజున శాఖాహారానికే పరిమితమైతే మంచిది. ఉపవాస దీక్షలు, జాగరణ చేస్తే పుణ్య ఫలితాలు కలుగుతాయి. ఏకాదశి రోజు పేల పిండిని తినే ఆచారముంది. పేలాల్లో బెల్లం, యాలకులను దంచి కలిపి పిండిని తయారు చేస్తారు. ఏకాదశి రోజు అన్ని దేవాలయాల్లో పేల పిండిని ప్రసాదంగా అందజేస్తారు. ఆరోగ్యపరంగా పేల పిండి మంచిది. గ్రీష్మ రుతువు ముగిసి వర్ష రుతువు ప్రారంభమవుతున్నందున శరీరానికి ఈ పిండి వేడిని కలగజేయడమే కాకుండా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. వేకువజామున భక్తులు తలంటు స్నానాలను ఆచరించి ఆలయాలకు వెళ్లి అభిషేకాలు, పూజల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కానున్నారు. ఇప్పటికే ఇళ్లను శుభ్రంగా కడుక్కుని ముగ్గులతో అలంకరించారు. తొలి ఏకాదశి కావడంతో కార్యక్రమాల నిర్వహణకు ఆలయాల్లో ప్రత్యేక పూజల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.

## నేడే కెటిఆర్ సభ

మొదటి పేజీ తరువాయి



పాల్గొనున్నారు. ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ తిరుమలగిరిలోనే ఉంటూ పనులను పర్యవేక్షిస్తూ కెటిఆర్‌కు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి భారీ ర్యాలీ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గం నుంచి 30 వేల నుంచి 40 వేల మందిని తరలించి బల ప్రదర్శన చేసేందుకు ఎమ్మెల్యే ఉన్నారు. ముఖ్య నాయకులకు బాధ్యతలు అప్పగించి పనులను పరిశీలిస్తున్నారు. 20 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన : మున్సిపాల్టీ కేంద్రంలో మంత్రి కెటిఆర్ 20 కోట్లతో నిర్మించే పనులకు నేడు శంకుస్థాపన చేయనున్నారు. 5 కోట్లతో నూతన మున్సిపాల్టీ భవనం, 3 కోట్లతో ఆడిటోరియం, 2 కోట్లతో డంపింగ్ యార్డ్, 6 కోట్లతో సిసి, డ్రైనేజీలు, కోటి రూపాయలతో కల్వర్టులు, 25 లక్షలతో రెండు స్వాగత సూచికలు, 50 లక్షలతో బతుకమ్మ ఘాట్, 50 లక్షలతో సెంట్రల్ లైటింగ్, కోటి రూపాయలతో నాలా పనులకు శంకుస్థాపన చేయనున్నారు. వీటితో పాటు మున్సిపాల్టీ అభివృద్ధిని కెటిఆర్ మరిన్ని వరాలు ప్రకటిస్తారనే ఆశలతో ప్రజలు ఉన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి జూన్ 28 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యే క పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ప్రధాన మంత్రి, దివంగత నేత పి.వి. నరసింహారావు జయంతి



ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ: మాజీ ప్రధాన మంత్రి, దివంగత నేత పి.వి. నరసింహారావు జయంతి సందర్భంగా నల్లగొండలోని క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆయన చిత్రటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రంలో, తెలంగాణ ప్రాంతంలో జన్మించి భారతదేశానికి ప్రధానమంత్రి అయిన గొప్ప నేత పివి నరసింహారావు అన్నారు. ఆయన ప్రధాన మంత్రిగా ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేసి భారత దేశాభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. ఆనాడు గొప్ప సంస్కరణలు తీసుకురావడం కారణంగానే నేడు భారతదేశం అభివృద్ధి చెందిందని ఆయన చెప్పారు. పి.వి. నరసింహారావు గొప్ప బహుభాషా కోవిదుడని సుఖేందర్‌రెడ్డి చెప్పారు. ఆయన అనర్గళంగా 17 భాషల్లో మాట్లాడి అందరిని ఆశ్చర్యానికి గురి చేసేవారన్నారు. కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాకుండా గొప్ప రచయితగా కూడా పి.వి. నరసింహారావు గుర్తింపు పొందారన్నారు. కవి సామ్రాట్ విశ్వనాథ్ సత్యనారాయణ రచించిన వేయి పడగలు అనే రచనను సహస్రఫన్ అనే పేరుతో పివి నరసింహారావు హిందీలోకి అనువాదం చేశారన్నారు. దేశానికి ఎంతో గొప్పగా సేవ చేసిన ఆయనను గొప్పగా గౌరవించుకునే అవసరం ఉందన్నారు. త్వరలోనే నల్లగొండ పట్టణంలో కూడా పివి విగ్రహాన్ని ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. పివి నరసింహారావు ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, కనగల్ జెడ్పిటిసి చిట్ల వెంకటేశం, స్థానిక వార్డు కౌన్సిలర్ యామ కవిత దయాకర్, బిఆర్ఎస్ పార్టీ నేతలు యామ దయాకర్, ఐతగోని స్వామిగౌడ్, గోపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, యాదయ్య, హరికృష్ణ, మునాస వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## తల్లి ఇద్దరు పిల్లలు ఆత్మహత్య

### తల్లి చేసిన తప్పిదంతో చిన్నారులు బలి

### కన్నీంటి వీడ్కోలు మధ్య ముగిసిన రాజేశ్వరీ, ఇద్దరు పిల్లల అంత్యక్రియలు



**చౌటుప్పల్, జూన్ 28 ప్రభాతవార్త :** ఆన్‌లైన్ గేమ్ ఆడి డబ్బులు పోగొట్టుకున్న సంఘటనలో తల్లితో పాలు ఇద్దరు పిల్లలను బలిగొంద సంఘటన చౌటుప్పల్ మున్సిపాలిటీలోని మల్లికార్జున్ నగర్ కాలనీలో మంగళవారం చోటు చేసుకుంది. వలిగొండ మండలం గుట్టకింది బొల్లెపల్లి గ్రామానికి చెందిన అవిశెట్టి మల్లేశం తన భార్య రాజేశ్వరి(30), తన ఇద్దరు అనిరుద్(3), హర్షవర్ధన్(2)లతో కలిసి నివాసం ఉంటున్నారు. తల్లి రాజేశ్వరి గత కొంత కాలంగా సరదా కోసం ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతూ వచ్చింది. ఆ తర్వాత డబ్బులు పెట్టి ఆన్‌లైన్ గేమ్స్ ఆడటం, చేతిలో డబ్బులు లేకపోయినా అప్పులు చేసి గేమ్స్ ఆడింది. అది తీరా ప్రాణాలపైకి వచ్చింది. చేసిన అప్పులు తీర్చాలని అడుగడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యే శరణ్యమని భావించి తన ఇద్దరు పిల్లలను ఇంట్లోని నీటి సంపులో వేసింది. వారు మృతి చెందారని తెలుసుకుని తాను కూడా అదే సంపులో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పాఠకులకు తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు తండోప తండాలుగా బుధవారం ఉదయం మృతురాలి ఇంటికి చేరుకుని మృతదేహాలను చూసి విలపిస్తున్న తీరు ఈ ప్రాంత వాసులంతా కన్నీంటి పర్యంతమయ్యారు. బుధవారం మధ్యాహ్నం రాజేశ్వరీతో పాటు చిన్నారుల మృతదేహాలకు అంత్య క్రియలు నిర్వహించారు. తల్లి చేసిన తప్పుకు అభం.. శుభం తెలియని చిన్నారులను బలితీసుకోవడం పట్ల కాలనీ వాసుల కన్నీంటి పర్యంతమయ్యారు.



## ఎన్‌సిసి క్యాండెట్స్‌తో వార్షిక శిక్షణా క్యాంప్ కార్యక్రమం



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** నల్లగొండ జిల్లాలోని వివిధ పాఠశాలలకు, కళాశాలలకు చెందిన ఎన్‌సిసి క్యాడెట్స్‌తో వార్షిక శిక్షణా క్యాంప్ నిర్వహిస్తున్నట్లు 31 తెలంగాణ బెటాలియన్ లెఫ్టినెంట్ కల్నల్, పరిపాలన అధికారి అనుజ్‌మన్ ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 1వ తేది నుండి 10వ తేది వరకు నిర్వహించే ఈ వార్షిక శిక్షణ క్యాంపుకు 570 మంది ఎన్‌సిసి క్యాండెట్స్ హాజరవుతారని ఆయన తెలిపారు. వార్షిక శిక్షణ క్యాంపు నల్లగొండ పట్టణం రాంనగర్‌లోని జిల్లా పోలీస్‌శాఖ శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఇందులో నల్లగొండ జిల్లాలోని వివిధ పాఠశాలలు కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## రూ.2 లక్షల విరాళం అందజేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నాగారం 28 ప్రభాతవార్త :** నాగారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో యాదవుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గంగదేవమ్మ ఆలయ అభివృద్ధికి భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రూ.2 లక్షల ఆర్థికసాయం విరాళంగా ప్రకటించి వెంటనే తన వ్యక్తిగత సహాయకులు సైదులును గ్రామానికి పంపించి యాదవుల చేతికి బుధవారం రూ.2 లక్షల అందజేశారు. ముస్ముందు ఏలాంటి సహాయం చేయడానికైన ఎల్లప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సాయం కోరిన వెంటనే రెండు లక్షల రూపాయల విరాళం ప్రకటించిన ఎంపి వెంకట్‌రెడ్డికి గ్రామ యాదవ సోదరులంతా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ అధ్యక్షులు దొనకొండ రమేష్, పసుపులేటి వెంకట్‌రెడ్డి, వెంకటభిక్షం, పసుల మల్లేష్, కొండ మల్లేష్, గైగుల్లా నరేష్, జాజుల వీరయ్య, చింతల చంద్రశేఖర్, లింగయ్య, చంద్రయ్య, లింగయ్య, మల్లేష్, బయ్యన్న, రవి, బద్రి తదితరులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



**శాలిగౌరారం 28 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఎంపిపి గంట లక్ష్మమ్మ రాములు ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. వచ్చిన అధికారులు ప్రగతి నివేదికను చదివి వినిపించారు. మండల సర్వసభ్య సమావేశానికి పూర్తిస్థాయిలో అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు హాజరుకాకపోవడంతో సమావేశ మందిరం బోసిపోయింది. ఎంపిపి గంట లక్ష్మమ్మ రాములు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మండల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎర్ర రనీలా, ఎంపిటిసిలు జోగు సైదమ్మ శ్రీనివాస్, దాసరి ప్రమీల, మండల తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపిడిఓ రేఖల లక్ష్మయ్య, ఏపిఎం జానకి, ఏపిఓ జంగమ్మ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు జ్యోతి, భవాని, ఎంపిఓ సుధాకర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## జియంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, సామాగ్రి పంపిణీ



**కేతేపల్లి, జూన్28, ప్రభాతవార్త:** కొర్లపహాడ్ గ్రామంలో జియంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నోట్‌పుస్తకాలు, పలకలు మరియు సామాగ్రిని సుమారుగా 60 మందికి విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఖ్య ప్రవీణ్ యంపిటిసి, యాదగిరి హెచ్‌యం, శ్రీనివాస్‌రెడ్డి ప్రోగ్రాం ఆఫీసర్, సతీష్ ఎన్‌హెచ్‌ఏఐ ప్రతినిధి, సందీప్ జియంఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తహశీల్దార్‌కి వినతిపత్రం

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి**

**తిప్పర్తి, జూన్28, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు (మార్క్సిస్టు) పార్టీ తిప్పర్తి మండల కమిటి ఆధ్వర్యంలో తహశీల్దార్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటి సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు ఈ రాష్ట్రంలో అర్హులైనటువంటి పేద ప్రజలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తుంది. తిప్పర్తి మండల వ్యాప్తంగా అనేక గ్రామాల్లో సొంత ఇల్లు సొంత ఇంఇ జాగలేక ప్రజలు అద్దె భవనాలలో నివసిస్తున్నారు. నిత్యం కూలీలుగా జీవనం సాగించే ప్రజలు వారి నెలసరి ఆదాయంలో సగానికి సగం ఇంటి అద్దెకు చెల్లించాల్సినటువంటి పరిస్థితి ఉన్నది. చాలా మంది ప్రజలు నేటికి పూరి గుడిసెల్లె లేదా ప్లాస్టిక్ కవర్లను ఇంటి రూపంలో మార్చి జీవనం సాగిస్తున్నారు. మండల వ్యాప్తంగా అర్హులైనటువంటి పేదలందరికి సొంత జాగా ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.5లక్షలు ఆర్థిక సహాయం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోకపోతే రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేయడానికి సిద్ధమవుతామని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం తిప్పర్తి



మండల కార్యదర్శి మన్నెం బిక్షం, సిఐటియు మండల కన్వీనర్ భీమగాని గణేష్, కెవిపిఎస్ జిల్లా నాయకులు గంటెకంపు రమణయ్య, సిపిఎం మండల నాయకులు సిపిఎం చనగోని వెంకన్న, ఆకిటి లింగయ్య, ఐద్వా తిప్పర్తి మండల నాయకురాలు జంజరాల ఉమా, గీతా కార్మిక సంఘం జిల్లా నాయకులు రొట్టెల జానయ్య, డివైఎఫ్ఐ నాయకులు శరత్, ఆంజనేయులు, నవీన్, గణేష్, సైదులు, పర్వతాలు, కొండమ్మ, బద్రమ్మ, సైదమ్మ, యల్లయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి



**తుంగతుర్తి 28 ప్రభాతవార్త :** అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి పాటు పడాలని ఎంపిపి గుండగాని రాములుగౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో విద్యుత్, మంచినీటి సమస్యలు లేకుండా అధికారులు చూడాలన్నారు. అధికారులు గ్రామాల్లో పర్యటించినప్పుడు సంబంధిత ప్రజాప్రతినిధులకు తెలియజేయాలన్నారు. గ్రామాలలో హరిత హారం కార్యక్రమంలో భాగంగా చెట్లను సంరక్షించే బాధ్యత సంబంధిత అధికారులు చూసుకోవాలన్నారు. ఈ మేరకు పలువురు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకవచ్చారు. సభకు రాని అధికారులకు నోటీసులు పంపిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భీంసింగ్, వైస్ ఎంపిపి మట్టపల్లి శ్రీశైలం యాదవ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

## ఊయల మహోత్సవానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన రాష్ట్ర నాయకులు



**గుర్రంపోడ్, జూన్28, ప్రభాతవార్త:** గుర్రంపోడ్ మండల పిట్టలగూడెం గ్రామ సర్పంచ్ పోలే రాములమ్మ రామచంద్రం మనుమరాలు ఊయల ఫంక్షన్ కొప్పోలులోని క్రాంతి ఫంక్షన్ హాల్‌లో జరగగా అట్టి కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు కడారి అంజయ్య, ఎంపిపి మంచికంటి వెంకటేశ్వర్లు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, రాష్ట్ర నాయకులు బాబురావు నాయక్, ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్‌రావు, ఉపాధ్యక్షులు వెలుగు రవి, ఎంపిటిసి దోటి చంద్రమౌళి, సీనియర్ నాయకులు ఎల్ఎన్‌రెడ్డి, తరి వెంకటయ్య, జాల మల్లేష్, కట్ట వెంకటేశం, మాజీ మండల అధ్యక్షులు గుండెబోయిన కిరణ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొంగరాల శ్రీను, మండల మైనార్టీ అధ్యక్షులు షేక్ సిరాజు, సోషల్ మీడియా తిరందాసు అంజయ్య, పోలే లింగస్వామి, భూపాలు, కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## సభా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



**తిరుమలగిరి 28 ప్రభాతవార్త :** నేడు తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలో జరిగే ప్రగతి నివేదన సభ ప్రాంగణాన్ని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ పరిశీలించారు. నేడు జరిగే ప్రగతి నివేదన సభకు అతిరథ మహారథులు పాల్గొనే సభకు ఐటి, పురపాలక మరియు విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డితో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పరిషత్ చైర్మెన్లు హాజరవుతున్నారని ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వాలంటీర్స్‌ను నియమించడం జరిగిందన్నారు. ఆయన వెంట రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎస్పీ రాజేష్‌కుమార్, డిఎస్పీ నాగభూషణం, బిఆర్ఎస్ నాయకులు శోభన్‌బాబు, రఘునందన్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్, బొలోరా ఢీ

**మిర్యాలగూడ క్రైం, జూన్ 28 ప్రభాతవార్త**

ట్రాక్టర్, బొలోరా ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు, బంధువులు తెలిపి వివరాలు ఇలా ఉన్నాయి. మిర్యాలగూడ మండలం కాల్వపల్లితండాకు చెందిన ఇస్లావత్ దుర్గా(27) దామరచర్ల మండలం నర్సాపురం వద్ద తన బంధువుల పొలం దున్ని తిరిగి స్వగ్రామానికి ట్రాక్టర్ నాగండ్లతో వస్తుండగా మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి అంజనేయ రైస్‌మిల్లు వద్ద బొలోరా ఢీకొట్టడంతో అతనికి తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా అసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. బొలోరా డ్రైవర్ బత్తిని సాయిలకు తీవ్ర గాయాలయ్యాయి. దుర్గా భార్య సంధ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నర్సింహులు తెలిపారు.



ఇస్లావత్ దుర్గా(ఫైల్) ఫోటో

## త్యాగానికి నిర్వచనం బక్రీద్ పండుగ : జగదీష్‌రెడ్డి

సూర్యాపేట, జూన్ 28, (ప్రభాతవార్త):



త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదినమని రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. భక్తి, త్యాగం, కరుణ, విశ్వాసం అనే గొప్ప గుణాలను బక్రీద్ పండుగ ప్రజల్లో పెంపొందిస్తుందని ఆయన తెలిపారు. అటువంటి పర్వదినాన్ని భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని ఆయన ముస్లిం సోదరులకు పిలుపునిచ్చారు. ఇస్లాం సహా మైనారిటీ మతస్తుల అభివృద్ధి సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను విజయవంతంగా అమలు చేస్తుందన్నారు.

## పరీక్షలు పకడ్బందిగా నిర్వహించాలి




సూర్యాపేట, జూన్ 28, (ప్రభాతవార్త):

జిల్లాలో టీఎస్‌పీఎస్‌సీ జూలై 1న నిర్వహించే గ్రూప్ 4 పకడ్బందీగా నిర్వహించాలని ఇంచార్జి డీఆర్‌ఓ రాజేంద్ర కుమార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెట్లు, రూట్ ఆఫీసర్లు, లైజనింగ్, పోలీస్ అధికారులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో జిల్లా ఎస్‌పీ రాజేంద్ర ప్రసాద్ లో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పరీక్షల నిర్వహణకు 97 కేంద్రాలు ఏర్పాటు చేయగా, వాటిని 22 రూట్లుగా విభజించామన్నారు. పరీక్షల నిర్వహణకు నియమించిన చీఫ్ సూపరింటెండెట్లు, లైజనింగ్ అధికారులు, రూట్ ఆఫీసర్లను నిబద్ధతతో ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఈఓ అశోక్, టీఎస్‌పీఎస్‌సీ అదికారి చైతన్యగౌడ్, ఆర్డీఓ కిషోర్‌కుమార్, డీఎస్‌పీ నాగభూషణం, వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరి మహిళను వయోవృద్దుల ఆశ్రమానికి తరలింపు



ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

పట్టణంలో లింగాల లక్ష్మి 89 సంవత్సరాలు కలిగి కూతుర్లు కొడుకులు అందరూ చనిపోయి ఒంటరి మహిళగా ఎర్రగొండపాలెం ప్రకాశం జిల్లా ఆంధ్ర ప్రదేశ్ చెందిన మహిళ పని మనిషిగా ఇండ్లలో పని చేసుకుంటూ తన శక్తిని కోల్పోయి ఒంటరి మహిళా నిరాశ్రయులాలుగా ఉండడంతో స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు ఒంటరిగా కూర్చుని ఉన్న ఈ మహిళను అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు భీమనపల్లి శ్రీకాంత్ చేరదీసి మాట్లాడడం జరిగింది. ఇట్టి విషయాన్ని వయోవృద్దుల టోల్ ఫ్రీ నెంబర్ 14567 కి ఫోన్ చేసి చెప్పడంతో జిల్లా సంక్షేమ అధికారిని కె.వి. కృష్ణవేణి ఆదేశాల మేరకు అక్కడికి మహిళా శిశు వికలాంగుల వయోవృద్దుల శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి మరియు టూ టౌన్ ఎస్సై వేమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి సహకారంతో ఆ వృద్దురాలికి ఏం సహాయం అవసరం అవుతుందో గుర్తించి వివరాలు కొనుక్కొని ఆమెతో చర్చించి వయో వృద్దుల ఆశ్రమానికి వెళ్ళడానికి ఆమె అంగీకారంతో మహాలక్ష్మి మండల దేవరకొండ పంపించారు.ఇట్టి కార్యక్రమంలో ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్, సఖి సెంటర్ నిర్వాహకులు మందాకిని సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపుతాం: ఎండి యూసుఫ్

కేతేపల్లి, జూన్ 28, (ప్రభాతవార్త):

నకిరేకల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు గెలవాలంటే మాజీ శాసన సభ్యులు వేదాస్ వెంకయ్య కుమారుడైన వేదాస్ శ్రీధర్ కుమార్ కుందూరు జానారెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆశీస్సులు ఉన్న నాయకుడు ఎలాంటి అవినీతి మచ్చలేని ఉత్సాహవంతుడు చదువుకున్నవాడు అహంబహంలేని కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్తను నియోజకవర్గంలోని నాయకులను కలుపుకొని పార్టీని ముందుకు తీసుకువెళ్ళే యువ నాయకుడైన శ్రీ వేదాస్ శ్రీధర్‌కుమార్ నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున అధిష్టానం టికెట్ ఇస్తే ముస్లిం మైనార్టీలతో సహా నియోజకవర్గంలోని అందరం కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీ తరపున హస్తం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపుతామని ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అధ్యక్షులు ఎండి యూసుఫ్‌జానీ పేర్కొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన రవీందర్



చిట్యాల, జూన్ 28 ప్రభాతవార్త

మున్సిపాలిటీకి చెందిన కాం గ్రెస్ పార్టీ నాయకులు జిట్ట స్వామి తల్లి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ బుధవారం పరామర్శించి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, గార్లపాటి రవీందర్‌రెడ్డి, జమాండ్ల శ్రీనివాసరెడ్డి, కందటి రమేష్‌రెడ్డి, పాల శివకుమార్, జంపాల వెంకన్న, వల్ల యాదగిరి, శేఖర్, లింగస్వామి, నాగరాజు, బాలకృష్ణ, యూసుఫ్, విష్ణు, సతీష్‌లు ఉన్నారు.

## మండలి చైర్మన్ గుత్తా పరామర్శ



చిట్యాల, జూన్ 28 ప్రభాతవార్త

తన చిన్ననాటి మిత్రుడు రిటైర్డ్ సిఐ మండడి శేఖర్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి శేఖర్‌రెడ్డి మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వేదుపల్లి శంకరయ్య, శీలా సత్యనారాయణ, కర్నాటి ఉప్పల్‌రెడ్డి ఆయన వెంట ఉన్నారు.

## నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్స్ పంపిణీ



చిట్యాల, జూన్ 28 ప్రభాతవార్త

విద్యార్థులు లక్ష్యంతో చదివితేనే భవిష్యత్‌లో ఉన్నత స్థాయిలో ఉంటారని, అందుకోసం ప్రాథమిక విద్య నుండే విద్యార్థులు కష్టపడి చదవాలని యూని అడ్వైజర్ ఓవర్సీస్ కన్సల్టెన్సీ సీఈవో కన్నెబోయిన బాలు యాదవ్ అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెంలో ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు స్టడీ మెటీరియల్, స్కూల్ బ్యాగ్స్ బుధవారం పంపిణీ చేశారు. తను ప్రాథమిక విద్యను ఈ పాఠశాలలోనే 1998లో చదువుకున్నానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కన్నెబోయిన చంద్రయ్య, కృష్ణ, వెంకన్న, లింగస్వామి, రాజిరెడ్డి, కృష్ణయ్య, ఉపాధ్యాయులు బండ మోహన్‌రెడ్డి, పగిడిపాటి నర్సింహ. వలివోజు వెంకటాచారి తదితరులు ఉన్నారు.

## 3న ధర్నాను జయప్రదం చేయాలి

కనగల్, జూన్ 28 ప్రభాతవార్త

సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని జూలై 3వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం సీపీఎం పార్టీ కనగల్ మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, కట్టిస్తామని చెప్పి ఇప్పుడు గృహలక్ష్మి పథకం కింద రూ. 3 లక్షలు ఇస్తామనడం ఎంత వరకు భావ్యమన్నారు. పేదలకు రూ. 5 లక్షలతో ఇండ్ల స్థలం ఉన్న వారికి గృహలక్ష్మి పథకం ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం రూ. 10 లక్షలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు ప్రభావతి, మండల కార్యదర్శి కందుల సైదులు, సహాయ కార్యదర్శి కానుగు లింగస్వామి, సోషల్ మీడియా కన్వీనర్ మహ్మద్ అక్రమ్, మండల కమిటీ సభ్యులు లింగయ్య, షేక్ సుల్తానా, గునలపురి మారయ్య, భోగరి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థితికి ఎదగాలి

ప్రధానోపాధ్యాయుడు మంద సత్యనారాయణ




కొండమల్లేపల్లి, జూన్ 28 ప్రభాతవార్త

విద్యార్థులు కష్టపడి చదివినప్పుడే ఉన్నతంగా ఎదుగుతారని ప్రధానోపాధ్యాయుడు మంద సత్యనారాయణ అన్నారు. దేవరకొండ డివిజన్ స్థాయి ఆర్‌బిఐ ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిటరసీ క్విజ్ ప్రోగ్రాంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమల్లేపల్లి విద్యార్థులు ద్వితీయ బహుమతి రావడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులు బి.పవన్, బి.శివకుమార్, సోషల్ ఫోరం ప్రోగ్రాం ఇంచార్జి జి.వెంకటయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంద సత్యనారాయణ అభినందించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారని, వారి కలలను సాకారం చయడంతోపాటు మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు చెరుపల్లి శ్రీనివాస్, క్రొర లోక్యానాయక్, లింగారెడ్డి, అశోక్‌రెడ్డి, సంపత్ ఖుమార్, సుధాకర్, గోవర్ధన్ రెడ్డి, పిజె నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు. ఈవిద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే ప్రోగ్రాంలో పాల్గొంటారు.

## శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

కొండమల్లేపల్లి, జూన్ 28 ప్రభాతవార్త

శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని ట్రైనీ ఐపిఎస్ శేషాద్రినిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కార్యాలయ ఆవరణలో ముస్లీం, హిందువుల సోదరులతో శాంతి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బక్రీద్, తొలి ఏకాదశి పండుగలు ఒకేరోజు వస్తున్నాయని, ప్రజలందరూ శాంతిసామరస్యాలతో పండుగలను ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. అలాగే గోవధను ఎవరూ చేపట్టవద్దని, ఒకవేళ ఎవరైనా నిబంధనలు అతిక్రమించి గోవధ చేపడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు లోనుకాకుండా ఏదైనా ఇబ్బందులు ఉంటే పోలీసులకు వెంటనే సమాచారం అందించవలసిందిగా కోరారు. ఈకార్యక్రమంలో సిఐ శ్రీనివాస్, ఎస్ఐ వీరబాబు, పోలీస్ సిబ్బంది, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


## ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి



నకిరేకల్, జూన్ 28 ప్రభాతవార్త :

ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారుల ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నకిరేకల్ ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు అన్నారు. నకిరేకల్‌లోని యంపిడివో కార్యాలయంలో బుధవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రత్యేకించి వర్షాకాలం ప్రారంభమై వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వైద్యాధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలన్నారు. విద్యుత్ అధికారులు కరెంటు సరఫరా విషయంలో జాగ్రత్తలు పాటిస్తూ ప్రజలకు, రైతులకు ఇబ్బందులు కలగకుండా, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోలు విషయంలో మిల్లుల యాజమాన్యం ఇబ్బందులు కలగజేయకుండా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దశాబ్ది ఉత్సవాల సందర్భంగా అన్ని శాఖల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి కోఆప్షన్ సభ్యులు జాన్ శాస్త్రి, ఎంపిడివో ఐ.అండాలు, ఎంపిటిసిలు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబైన దేవరచెర్ల ముని శివాలయం



*చందంపేట,28జూన్,ప్రభాతవార్త:*
క్రీ.శ.13వ శతాబ్దంలో రేచర్ల పద్మనాయకుల స్వహస్తాలతో నిర్మితమైన నల్లమల్ల అభయారణ్యంలో సహజసిద్ధమైన ప్రకృతి అందాలతో అలరారుతూ ఉంటుంది హరహర మల్లన్న దేవాలయం. పార్వతీపరమేశ్వరుల దర్శనానికి 29 జూన్ తొలి ఏకాదశి పర్వదినాన వేడుకలకు మండలంలోని యలమలమంద గ్రామ పంచాయితీ దేవరచెర్ల తండాలో శ్రీముని శివాలయం ముస్తాబు అయ్యింది.వేడుకల ఏర్పాట్ల కోసం శ్రీ మునిదేవుని హేమా సౌకార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కేతావత్ హేమ్లాల్ నాయక్,వైస్ చైర్మన్ లక్ష్మణ్‌నాయక్ ,సభ్యులు ప్రతాప్‌సింగ్ ,భదర్‌సింగ్ బావోజి లక్ష్మణ్‌నాయక్, సర్పంచ్ నెహ్రూ నాయక్‌లు దగ్గరుండి పర్యవేక్షించారు.కార్యక్రమంలో భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు త్రాగునీరు అన్నదాన కార్యక్రమాలు విధిగా నిర్వహించబడతాయని, తొలి ఏకాదశి పర్వదినాన భక్తులు భారీగా తరలిరానున్నారని తెలియజేశారు. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలం నుంచే కాకుండా ఇతర ప్రాంతాలనుండి స్వామివారి దర్శనానికి భక్తులు భారీగా హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు పూజా సామాగ్రి గుట్టపై శివాలయంలో లభిస్తుందని చెప్పారు.ఉదయం 6గంటలనుండి సాయంత్రం 6గంటలవరకు పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.భక్తుల సౌకర్యార్థం దేవరకొండ నుండి కంబాలపల్లి పొగిల్లా గ్రామానికి వెళ్లే బస్సులో ఆలయానికి రావచ్చని అన్నారు.

## ప్రజా సమస్యలపై స్పందించండి

### ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి




*త్రిపురారం,28జూన్,ప్రభాతవార్త:*
మండలంలోని వివిద గ్రామాలలో నెలకొన్న సమస్యలపై అధికారులు స్పందించి వాటిపరిష్కారానికి కృషి చేయాలని జడ్పీటిసి ధనావత్ భారతి అన్నారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిపి అనుముల పాండమ్మ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న వివిద సమస్యల్లో ప్రధానంగా ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో అంటురోగాలు ప్రబలే ప్రమాదం ఉన్నందున వాటి నివారణకై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు పారిశుద్య పనులు చేపట్టాలన్నారు. అనంతరం ఎంపిపి అనుముల పాండమ్మ మాట్లాడుతూ స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయ సహకారంతో సమస్యల పరిష్కారంకోసం కృషి చేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు అందరూ సహకరించాలన్నారు.ఎంపిటిసి గట్టు యాదగిరి మాట్లాడుతూ ౼ తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది కొరత కారణంగా వివిద పనుల నిమిత్తం కార్యాలయానికి వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.ఈ సమావేశంలో ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి ఎంపిడివో అలివేలు మంగమ్మ,వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, నాయబ్ తహసీల్దార్ గాదె సైదులు,వ్యవసాయ అధికారిణి పార్వతి చౌహాన్, ఎంపిఓ దూపాటి భిక్షంరాజు, వైద్యాధికారులు డాక్టర్ శంకర్, ప్రియాంక, ఏఈలు రవీందర్‌రెడ్డి, నరేష్,మోహన్‌గాంధీ, ఎంఈవో బాలాజినాయక్, ఎపిఎం అశోక్‌కుమార్,ఎపిఓ ఎల్. సూరనాయక్,పలువురు ఎంపిటిసిలు, సర్పంచులు,వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేపట్టాలి

*త్రిపురారం,28జూన్,ప్రభాతవార్త:*
కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిద సంక్షేమ అభివృద్ధి పథకాలపై విస్తృత ప్రచారం చేపట్టాలని భారతీయ జనతాపార్టీ సాగర్ నియోజకవర్గం ఇన్చార్జ్ డాక్టర్ పానుగోతు రవికుమార్ నాయక్ అన్నారు.కేంద్రంలో నరేంద్రమోడి నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న మహజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో బుధవారం మండల కేంద్రంలో నరసింహారావు ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ పథకాలపై ఇంటింటికి బిజెపి కార్యకర్తలు, నాయకులు ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పార్లమెంటరీ మీడియా కోకన్వీనర్ ఇలాంటి సైదులు యాదవ్, నేనావత్ వెంకట్, పరమేశ్, దత్తాత్రేయ, హరిచంద్ర రమేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## నూకల వేణుగోపాల్‌రెడ్డికి డీఎస్పీగా పదోన్నతి

*పెద్దవూర, జూన్ 28 ప్రభాతవార్త:*
పఠాన్ చెరువు సిఐగా బాధ్యతలు వహిస్తున్న వేణుగోపాల్‌రెడ్డి డీఎస్పీగా పదోన్నతి వచ్చిన సందర భంగా వారిని నల్లగొండ జిల్లాకు ప్రవేశించగానే ఘనస్వాగతం లభించింది. స్వంతం గ్రామం ముకుందాపూర్ వెళ్లుతున్న విషయం తెలుసుకుని పెద్దవూర మండల కేంద్రానికి చెందిన పలువురు విద్యార్ధి నేతలు, వేణుగోపాల్‌రెడ్డి అభిమానులు ఆయనకు ఘనస్వాగతం పలికి వారిని పెద్దవూర మండల కేంద్రంలో డీఎస్పీగా పదోన్నతి పొందిన సందర్భంగా వారిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మీ అభిమానానికి పాత్రుడనై మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తనను కలిసిన యువకులకు తెలిపారు. ఆయన వెంట జిల్లా నాయకులు గండికోట యాదగిరి, జంపుల రవి, బిఆర్‌ఎస్‌వి విద్యార్ధి నాయకులు జోగు రమేష్, రవినాయక్, నిడమనూర్ కోఆప్షన్ నెంబర్ సలీం, తిరుమలగిరి మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు నహీం ఉన్నారు.

## గాయపడిన కావేరికి పాఠ్యపుస్తకాలు అందజేత

*నేరేడుచర్లటౌన్ జూన్ 28 ప్రభాతవార్త*



సుమారు ఆరు నెలల క్రితం నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని ఎన్‌టిఆర్ కాలనీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రిని, తమ్ముడిని కోల్పోయిన రామాపురం గ్రామానికి చెందిన పిల్లలమర్రి కావేరికి పాఠ్యపుస్తకాలను స్థానిక వ్యాపారులు కోటగిరి వేణు, దేవిరెడ్డి నాగిరెడ్డి, మధు బుధవారం అందజేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన కావేరిఇటీవల ఆరోగ్యం మెరుగవడంతో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 10వ తరగతి విద్యనభ్యసించడానికి వెళుతుండగా ఆర్ధిక పరిస్థితుల వలన గైడ్స్, నోటుబుక్స్ కొనలేని పరిస్థితిలో ఉండగా సుమారు రూ.2500ల వి లువ గల పుస్తకాలను కావేరికి, కావేరి తల్లి కళ్యాణిలకు అందజేశారు. కావేరి విద్యనభ్యసించి ఉన్నతస్థాయికి చేరు కోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి సైదిరెడ్డి పాల్గొన్నారు.

## కాలుష్యాన్ని నివారించేందుకు చెట్లను పెంచాలి



*మేళ్ళచెరువు జూన్ 28 ప్రభాతవార్త*
మండలంలోని వెంకటరామాపురం గ్రామంలో వివిధ అభివృద్ధి కార యక్రమాలను జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సురేష్ పరిశీలించారు. సమావేశంలో సిఈవో మాట్లాడుతూ పరిశ్రమల,వేలాది వాహనముల కాలుష్యాన్ని నివారించేందుకు, సకాలంలో వర్షాలు కురిసి మంచిగా పంటలు పండేందుకు మొక్కలు నాటాలని, శ్రద్ధగా భారీ సంఖ్యలో చెట్లను పెంచాలన్నారు. గ్రామంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణం పనులను, పుర వీధుల సిమెంట్ రోడ్లను, ఇటీవల నిర్మించిన డ్రైనేజీ కాలువను, అంగన్‌వాడీ కేంద్రమును, సెగ్రిగేషన్‌షెడ్, డంపింగ్ యార్డ్‌ను, వైకుంఠదామంను, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి తదుపరి గ్రామ పంచాయితీ రికార్డులను పరిశీలించారు. వెంకటరామాపురం గ్రామ అభివృద్ధిని చూసి సంతోషం వ్యక్తం చేశారు. గ్రామపంచాయితీ సర్పంచ్‌ను, పాలకవర్గ సభ్యులను అభినందించారు. తదుపరి మండల పరిషత్ కార్యాలయంలో వివిధ అభివృద్ధి పనుల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలలో ఎంపిడివో మహ్మద్ ఇసాక్ హుస్సేన్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ ఇమ్రాన్, సర్పంచ్ బేత కల్పన వీరనాగిరెడ్డి, ఇర్ల నారాయణరెడ్డి, పవన్‌కుమార్, ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడి ్డ త పాల్గొన్నారు.

## రేవూరు దేవాలయాల భూముల కౌలు ఖరారు

*మేళ్ళచెరువు జూన్ 28 ప్రభాతవార్త*
మండలంలోని రేవూరు గ్రామంలో గల సిద్ధిలింగేశ్వరస్వామి, వేణుగోపాలస్వామి, ఆంజనేయస్వామి ఇంకా పలుదేవాలయాలకు చెందిన 41 ఎకరాల దేవాలయాల భూములను బుధవారం రైతులతో కౌలు ఖరారు చేశారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో కౌలు బహిరంగవేలం కార్యక్రమంలో భూములను పూర్వం నుంచి చేసుకుంటున్న రైతులకు పొందుబాటుగా ఎకరానికి రూ.6,950లు కౌలును ఒక సంవత్స రంపాటు హక్కుతో ఖరారు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మణ్‌రావు, గుజ్జుల కొండారెడ్డి, సర్పంచ్ తుమ మ్మల అన్నపూర్ణ నారాయణతో పాటు ఆలయాల అర్చకులు, రైతులు పాల్గొన్నారు.

## గోవధ జరగకుండా చూడాలని ఎస్.ఐకి వినతి



*హాలియా, ప్రభాతవార్త. జూన్ 28:*
బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమ రవాణా గోవధ జరగకుండా చూడాలని అర్‌ఎస్‌ఎస్ వివిధ క్షేత్రాల అధ్వర్యంలో హాలియా ఎస్.ఐ.కి బుధవారం వినతి పత్రం అందజేశారు. హిందువుల పవిత్రంగా భావించే గోవులను బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా కబేళాలకు తరలించడం కోయడం లాంటి చర్యలు జరగకుండా తెలంగాణ గోవధ నిషేధ చట్టంనీ అమలు చేయాలని సామరస్య పూర్వకంగా పండుగలను జరుపుకోవాలని వినతి పత్రంలో తెలియజేశారు. హిందువుల మనోభావాలు దెబ్బతీయకుండా మత సామరస్యాన్ని కలిగి ఉత్స వాలు జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో అర్‌ఎస్‌ఎస్ అహల్య ఖండ సహ్ కార్యవహ్ బొమ్మపాల కోటేష్, బీజేవైఎమ్ అనుముల మండల ప్రెసిడెంట్ మేకల సతీష్, తుమ్మల కృష్ణ, బీజేవైఎమ్ ధర్మ జాగరణ సమితి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దిర్శించర్ల పాఠశాలలో నోటు పుస్తకాలు పంపిణీ



*నేరేడుచర్లరూరల్ జూన్ 28 ప్రభాతవార్త*
నేరేడుచర్ల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రభుత్వం సరఫరా చేసిన నోటు పుస్తకాలనునేరేడుచర్ల జడ్‌పిటిసి రాపోలు నర స్రయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదా ్యర్థుల ఉజ్వ ల భవిష్యత్ కోసం ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను, సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగపరుచుకొన ఉన్నత శి ఖరాలకు చేరాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో కార్పోరేట్ వసతులు కల్పిస్తు నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, మద్యాహ్న భోజనంతోపాటు మౌలిక వసతులు క ల్పిసు ్తందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటి చైర్మన్ వరాల కిరణ్మయి, ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఉపాధ్యాయులు వి.శ్రీనివాసరావు, ఎ.అశోక్‌కుమార్, ఎన్.విజయ్‌కుమార్, బి.శంకర్, బి.వెంకటకృష్ణ, షేక్ షబీనా తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశికి ముస్తాబైన ఆలయాలు



*నేరేడుచర్లటౌన్ జూన్ 28 ప్రభాతవార్త*
ఈనెల 29న తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా నేరేడుచర్ల పట్టణ, మండలంలోని ఆలయాలను ఆయా ఆలయ కమిటీలు ముస్తాబు చేశారు. పట్టణంలోని అన్నపూర్ణ విశ్వేశ ్వరాలయం, శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం, మండలంలోని సోమప్ప ఆలయం, దిర్శించర్లలోని శివాలయం, రామాలయం, కందులవారిగూడెంలోని కోదండ రామాలయంలో భక్తులకు కావలసిన ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ సంవత్సరం తొలి ఏకాదశితో పండుగలు ప్రారంభమవుతున్న ందున ఆలయాలకు వచ్చే భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించడానికి ఆలయ కమిటి, ఆలయ పూజారులు సిద్ధం చేశారు.



## ఎమ్మెల్యే పరామర్శ ఆర్థిక సహాయం అందజేత

*నార్కట్‌పల్లి, జూన్ 28 ప్రభాతవార్త*



పట్టణ కేంద్రానికి చెందిన మోర యశోద అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం నియోజకవర్గ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆమె మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారికి రూ.2ఏ వేల ఆర్ధిఖ సహాయాన్ని అందజేసి మనోధైర్యాన్ని కలి ్పంచారు.ఆయన వెంట దుబ్బ రవి, బొబ్బలి దేవేందర్, స్థానిక నాయకులు, గ్రామస్థులు నివాళులు అర్పించారు.

## సత్తయ్య కుటుంబానికి అండగా ఉంటాం

*నార్కట్‌పల్లి, జూన్ 28 ప్రభాతవార్త*



మండలంలోని షాపల్లి గ్రామానికి చెందిన నిమ్మనగోటి సత్తయ్య కుమారుని మృతి పట్ల మాజి ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రధాన అనుచరుడు గ్రామ మాజి సర్పంచ్ సిద్ధగోని స్వామి గౌడ్ తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.బుధవారం పెద్దకమ్మకు హాజరయి వారి కుటు ంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఆయన వెంట నిమ్మనగోటి వెంకన్న, గోలి సాగర్, జాల ముకుందం తదితర నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ చట్టాలపై రైతులకు అవగాహన

*నార్కట్‌పల్లి, జూన్ 28 ప్రభాతవార్త*




రైతులకు సంబంధించిన విత్తనాలు, ఎరువులు , పురుగుమందుల ఎంపికలో నాణ్యత గురించి అదే విధంగా వ్యవసాయ భూముల సరిహద్దు సమస్యలు, భూమార్పిడి వంటి రైతులకు సంబంధించిన వ్యవసాయ చట్టాలపై డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరి దీప్తి బుధవారం నార్కట్‌పల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అవగాహన కల్పించారు.వ్యవసాయ చట్టాలు మరియు సమస్యల పట్ల కూలంకశంగా వివరించి ఎటువంటి చట్టపరమైన సహాయసహకారాలకైనా అందుబాటులో పారా లీగల్ వాలంటీర్లు ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వై.గిరి ప్రసాద్, స్థానిక రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ తరుణ్, ఏఈఓ లియాకత్ అలీ, పారాలీగల్ వాలంటీర్లు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఆచార్య లింబాద్రికి శుభాకాంక్షలు తెలిపిన ఎంజియు ఉపకులపతి

*నార్కట్‌పల్లి, జూన్ 28 ప్రభాతవార్త*

ఇటీవలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా నియమించిన ఆచార్య ఆర్.లింబాద్రికి, వైస్ చైర్మన్ ఎస్.కె.మహమూద్‌లకు ఎంజియు ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ తుమ్మా కృష్ణారావు, ఓఎస్‌డి అల్వాల రవి, పాలకమండలి సభ్యులు డా॥ఆకుల రవి, డా॥బి.సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యశోద మృతి పట్ల సంతాపం తెలిపిన నాయకులు

*నార్కట్‌పల్లి, జూన్ 28 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి మండల కేంద్రానికి చెందిన మోర యశోద అఆరోగ్యంతో అకాల మరణం చెందగా ఆమె మృతి పట్ల మాజి శాసన సభ్యులు వేదాసు వెంకయ్య, రాష్ట్ర నాయకులు వేదాసు శ్రీధర్ తదితర నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించి సంతాపం వ్యక్తం చేశారు.ఆమె కుటుంబ సభ్యులను ఓదారుస్తూ దహన సంస్కారాల నిమిత్తం వారికి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.కార్యక్రమంలో నార్కట్‌పల్లి టౌన్ ప్రెసిడెంట్ జెరిపోతుల భరత్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండా జలంధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మేడబోయిన నాగరాజ్ యాదవ్, ఎన్ఎస్‌యుఐ అధ్యఓఉడు గణేష్, చిట్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగారపు గణేస్ , పగడాల రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## కుల సంఘాల భవనాల నిర్మాణానికి స్థలపరిశీలన

*నార్కట్‌పల్లి, జూన్ 28 ప్రభాతవార్త*



మండలానికి చెందిన వివిధ కుల సంఘాల భవనాలకు స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య సహకారంతో నిధులు మంజూరైన నేపథ్యంలో ఆయా భవనాల నిర్మాణాలకు గాను స్థానిక తహశిల్దార్‌తో సైదులుతో కలిసి స్థలాలను పరిశీలించారు మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి .కార్యక్రమంలో ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, మాఇ ఎంపిటిసి ఐతరాజు యాదయ్య, రాధారపు భిక్షపతి, కన్నెబోయిన సైదులు, డా॥మార్క్ నారాయణ, ప్రజ్ఞాపురం శ్రీనివాస్, మచ్చ నరేష్, వివిధ కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

*నార్కట్‌పల్లి, జూన్ 28 ప్రభాతవార్త*

గురువారం జరుగనున్న బక్రీద్ మరియు తొలిఏకాదశి పండుగల దృష్ట్యా టౌన్‌లో అన్ని మతాల పెద్దలు శాంతియుత వాతావరణంలో అన్ని మతాల వారు సామరస్యంగా ఉండి ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని నార్కట ్పల్లి ఎస్సై సైదాబాబు అన్నారు.బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో టౌన్‌లోని అన్ని మతాల పెద్దలను పిలిపించి మైత్రి సమావేశం నిర్వహించి అందరూ సహకరించాలని కోరారు.కార్యక్రమంలో వివిధ మత పెద్దలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు చెక్కుల పంపిణీ

*నార్కట్‌పల్లి, జూన్ 28 ప్రభాతవార్త*

ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కాలువ తవ్వకాల్లో భూమి కోల్పోతున్న మండలంలోని చౌడంపల్లి, ఔరవాణి, బ్రాహ్మణ వెల్లెంల గ్రామాలకు చెందిన 30 మంది రైతులకు బుధవారం స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో సైదులు చేతుల మీదుగా నష్ట పరిహార చెక్కులను అందజేశారు.కార్యక్రమంలో లబ్దిదారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల పంపిణీ

*డిండి, జూన్ 28 ప్రభాతవార్త*



భారతదేశం జి 20 కి ప్రాతినిద్యం వహిస్తున్న నేపథ్యంలో పాఠశాల విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత ఉండాలనే సంకల్పంతో ఆర్‌బిఐ దేశ వ్యాప్తంగా ఎనమిది, తొమ్మిది,పదవ తరగతి విద్యార్థులకు ఫైనాషియల్ లీటరసీ అనే అంశంపై మండల స్థాయిలో జరిగిన క్విజ్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెరుకుపల్లి విద్యార్థులు రాము, నవ్యశ్రీ మొదటి బహుమతి సాధించారు. ఈసందర్భంగా విద్యార్థులను సాంఘిక ఉపాధ్యాయులు ధనమ్మ, ప్రభావతి లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంరెడ్డి ఉపాధ్యాయులు తిరుపతయ్య, జయరాజు, సృజన, రమాదేవి, వేణు, లాల్ సింగ్, లెనిన్ బాబు, రాహూఫ్, రవి అభినందించారు.

## శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఏకాదశి మహాయజ్ఞం

**ఏడాదిపాటు ప్రతి ఏకాదశికి శ్రీలక్ష్మీనారాయణ స్వామియజ్ఞం**

*కట్టంగూర్, జూన్ 28 ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవస్థానంలో ఏడాది పాటు ఏకాదశి మహా యజ్ఞాన్ని నిర్వహించుచున్నారు. ప్రతి ఏకాదశి రోజున యజ్ఞం నిర్వహించబడుతుంది. నేడు తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా అంకురార్పణ జరగనుంది. గురువారం ఉదయం 9 గంటలకు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి యజ్ఞం ప్రారంభమవుతుందని కట్టంగూర్ శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయ పూజారి రామడుగు శ్రీనివాసశర్మ వెల్లడించారు. ఈమేరకు ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తూ యజ్ఞంపై కూర్చునే ఆసక్తిగల భక్తులు ముందు రోజు సమాచారం అందించాలని, ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున భక్తులు హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## కోడ్ ఆఫ్ డిసిప్లేయిన్ రద్దు చేసి అన్ని సంఘాలను ఆవ్హానించాలి

**-మణుగూరు ఏరియా బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 28:*



సింగరేణి సంస్థ యాజమాన్యం వెంటనే కోడ్ ఆఫ్ డిసిప్లేయిన్ రద్దు చేసి మైన్స్, సేఫ్టీ కమిటీల సమావేశాలతోపాటు ఏరియా, కార్పోరేట్ స్థాయి స్ట్రక్చర్ సమావేశాలకు అన్ని కార్మిక సంఘాలను ఆహ్వానించాలని ఏఐటీయూసీ మణుగూరు ఏరియా బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన బుధవారం పీవీ కాలనీ ఏఐటీయూసీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సింగరేణి కాలరీస్‌లో గుర్తింపు కార్మిక సంఘం(టీబీజీకేఎస్) కాలపరిమితి అయిపోయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అండతో యాజమాన్యం, టీబీజీకేఎస్ ఒక్కటై కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఎన్నికలు నిర్వహిస్తామని ఆర్ఎల్‌సీ వద్ద ఒప్పుకుని ఓటమి భయంతో రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యం అండతో టీబీజీకేఎస్ కోర్టు వెళ్లిందన్నారు. సింగరేణి డైరెక్టర్ల అన్ని సంఘాలను పిలుస్తామని పేపర్ ప్రకటన కాకుండా కోడ్ ఆఫ్ డిసిప్లేయిన్ రద్దు చేసి అన్ని ఏరియాల జీఎంలకు సర్క్యులర్ జారీ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

# నేడు తొలి ఏకాదశి..శయన ఏకాదశి

*డిండి, జూన్ 28 ప్రభాతవార్త*

హిందూ సంప్రదాయంలో అత్యంత ప్రాముఖ్యత ఉన్న తొలి ఏకాదశి పండుగలకు ఆది. తెలుగు సంవత్సరంలో అన్ని పండగలను వెంటపెట్టుకోచ్చేదే తొలి ఏకాదశి. తొలి ఏకాదశి అనగా ఆషాడ శుద్ధ ఏకాదశిని "తొలి ఏకాదశి" అంటారు. సంవత్సరం మొత్తం మీద వచ్చే 24 ఏకాదశులు (ప్రతీ నెల కృష్ణ పక్షంలో ఒకటి,శుక్ల పక్షంలో ఒకటి మొత్తంగా రెండు ఏకాదశులు వస్తాయి. ఏదో ఒక ప్రత్యేకత సంతరించుకుంటాయి. ఏకాదశి అంటే పదకొండు అని అర్థం. మనకు ఉన్నటువంటి ఐదు జ్ఞానేంద్రియాలు,ఐదు కర్మేంద్రియాలు వీటిని పనిచేయించే అంతరేంద్రియం అయిన మనసు కలిపితే పదకొండు. ఈ పదకొండు ఏకోన్ముకంగా పనిచేసే సమయమే ఏకాదశి.

తొలి ఏకాదశి విశిష్టత... ఆషాఢ మాస ఏకాదశి తొలి ఏకాదశిగా (ఆషాఢ శుద్ధ ఏకాదశిగా) జరుపుకుంటారు. దీనినే "శయన ఏకాదశి, ప్రథమ ఏకాదశి,"హరివాసరం" అని కూడా అంటారు. ఈ రోజు నుంచీ శ్రీ మహావిష్ణువు క్షీరాబ్ధి యందు శేషపాన్పు పైన శయనిస్తాడు. కనుక దీన్ని "శయన ఏకాదశి" అంటారు. నిజానికి ఒకరకంగా పరిశీలిస్తే, ఇది ప్రకృతిలో జరిగే మార్పులకు (పంచ భూతాలు, సూర్య చంద్రులు, గ్రహాలు పరస్పర సంబంధాన్నీ,వాటి గమనాన్ని బట్టి) సంకేతంగా చెప్పుకోవచ్చు. ఉత్తర దిశగా ఉన్న సూర్యుడు ఈరోజు నుండి దక్షిణ దిశకు వాలుతున్నట్టు కనిపిస్తాడు (సూర్యుడు దక్షణం వైపుకు మరలినట్లు, ఈ రోజు నుంచి దక్షణాయన ప్రారంభాన్ని సూచిస్తుంది). అంతేగాక చాతుర్మాస్య వ్రతం కూడా ప్రారంభమౌతుంది. ఇదే రోజున గోపద్మ వ్రతమును ఆచరిస్తారు. ఈ వ్రతాన్ని ఈ రోజు మొదలుకొని, కార్తీక మాస శుక్ల పక్ష ద్వాదశి వరకు అంటే క్షీరాబ్ధి ద్వాదశి వరకు ఆచరించవలెనని పురాణాలు చెబుతున్నాయి.

తొలి ఏకాదశి జరుపుకొను విధానం.....

మహిమాన్వితమైన ఈ ఏకాదశి పర్వదినాన వ్రతాన్ని ఆచరిస్తే సూర్యచంద్ర గ్రహణములలో భూమి దానాలిచ్చినంత, అశ్వమేధ యాగం చేసినంత, అరవై వేల సంవత్సరాలు తపస్సు చేసినంత పుణ్యం లభిస్తుందని ఏకాదశి వ్రత మహత్యాన్ని గురించి మన పురాణాలు చెబుతున్నాయి.మహాసాధ్వీ సతీ సక్కుభాయి ఈవ్రతాన్నే ఆచరించి మోక్ష సిద్ధి పొందటం జరిగింది. వ్రతంలోని ప్రధాన నియమాలు.



**ఉపవాస ఫలితాలు..**

ఈ వ్రతాన్ని ఆచరించదలచినవారు దశమి నాడు రాత్రి నిహారులై ఉండి ఏకాదశి నాడు సూర్యోదయానికి ముందుగా కాలకృత్యాలు తీర్చుకుని శ్రీహరిని పూజించాలి. ఆ రోజు మొత్తం ఉపవాసం ఉండాలి. అసత్యమాడరాదు. స్త్రీ సాంగత్యం పనికి రాదు. కాని పనులు, దుష్ట ఆలోచనలు చేయకూడదు. ఆ రోజు రాత్రంతా జాగరణ చేయాలి. మర్నాడు అనగా ద్వాదశి నాడు ఉదయాన్నే కాలకృత్యాదుల అనంతరం శ్రీహరిని పూజించి నైవేద్య తాంబూలాలు సమర్పించి భోజనం చేయాలి. అన్నదానం చేయడం చాలా మంచిది.

ఏకాదశి వ్రతమాచరించేవారు ఇవి తినరాదు... ఆషాఢమాస తొలి ఏకాదశి రోజున సూర్యోదయానికి ముందే లేచి, శుచిగా స్నానమాచరించి, శ్రీహరి నిష్ఠ నియమాలతో పూజించాలి. పూజ గదిని శుభ్రం చేసుకుని విష్ణుమూర్తి ప్రతిమకు లేదా పటానికి పసుపు , కుంకుమలు పెట్టి పుష్పాలతో అలంకరించుకోవాలి. తర్వాత చక్కెర పొంగలిని నైవేద్యంగా పెట్టి కర్పూర హారతివ్వాలి.

ఏకాదశి వ్రతమాచరించే వారు కాల్చి వండినవి, మాంసాహారం, పుచ్చకాయ, గుమ్మడి కాయ, చింతపండు, ఉసిరి,ఉలవలు, మినుములు తీసుకోకూడదు. అదేవిధంగా మంచంపై శయనించడం చేయకూడదని పురాణాలు చెబుతున్నాయి. ఈ ఏకాదశి విశిష్టతను గురించి పద్మ పురాణంలో వివరించారు. అష్టకష్టాలతో తల మునుకలౌతున్న మానవజాతిని ఉద్ధరించటానికి సాక్షాత్ శ్రీహరే ఈ ఏకాదశిని ఏర్పాటు చేసాడనీ, ఈవ్రతాన్ని నియమనిష్టలతో ఆచరించిన వారు సమస్త వ్యధల నుంచీ విముక్తి పొందగలరనీ, మరణానంతరం వైకుంఠ ప్రాప్తి లభిస్తుందనీ పద్మ పురాణంలో పేర్కొన్నారని చెప్తుంటారు.

ఈరోజు నుండి కార్తిక శుద్ధ ఏకాదశి వరకు 'చాతుర్మాస్య వ్రతం' అవలంబిస్తారు. శాకాహారులై ఉపవాస వ్రతం ఆచరించాలన్నది, ఈ చాతుర్మాస్య వ్రత నియమం. ఏకాదశినాడు ఉపవసించి, మర్నాడు పారణ చేసి , ప్రసాదం తీసుకొని వ్రతం ముగిస్తారు. ఇది ముఖ్యంగా రైతుల పండుగ. ఏరువాక లాగే తొలి ఏకాదశిని వేడుక చేసుకుంటారు.అతివృష్టి, అనావృష్టి లాంటి ప్రకృతి వైపరీత్యాలు చోటు చేసుకోకూడదని , పైరుకు ఏ రకమైన తెగుళ్ళు సోకకూడదని, ఇతరత్రా ఏ సమస్యలూ ఎదురవకూడదని దణ్ణం పెట్టుకుంటారు. తొలి ఏకాదశి పండుగ నాడు మొక్కజొన్న పేలాలను మెత్తటి పొడిగా దంచి, అందులో నూరిన బెల్లం కలిపి దేవుడికి నైవేద్యంగా సమర్పించి, ప్రసాదంగా తీసుకుంటారు.తొలి ఏకాదశినాడు ఈ పేలపిండిని తప్పకుండా తినాలని విశ్వసిస్తారు. తొలి ఏకాదశి రోజున శేషసాయిని పూజిస్తే..ప్రతినెలా వచ్చే ఏకాదశి రోజున శ్రీహరిని పూజిస్తే అష్టైశ్వర్యాలు చేకూరుతాయని పండితులు అంటున్నారు. ఈ మాసంలోనే బోనాలు, పశుపూజ, శకట ఆరాధనలు చేస్తారు.

ప్రాశస్త్యం.... ముఖ్యంగా ఆషాఢమాసం వచ్చే తొలి ఏకాదశి రోజున ఒంటి పూట భోంచేసి , శేషశాయి అయిన లక్ష్మీనారాయణ మూర్తిని స్తుతిస్తే కోటి పుణ్యాల ఫలం లభిస్తుందని విశ్వాసం. ఆషాఢమాసము శుక్లపక్ష ఏకాదశి నాడు విష్ణుమూర్తి పాలకడలిపై యోగనిద్రలోకి వెళ్ళే సందర్భాన్ని తొలిఏకాదశిగా పరిగణిస్తారు. స్వామి నిద్రించే రోజు కాబట్టి దీనిని శయన ఏకాదశి అని కూడా అంటారు. సతీ సక్కుబాయి ఈ శయన ఏకాదశి నాడే మోక్ష ప్రాప్తి పొందింది. తొలిఏకాదశి నాడు రోజంతా ఉపవాసం ఉండి, రాత్రికి జాగారం చేసి, మర్నాడు ద్వాదశినాటి ఉదయం విష్ణుమూర్తిని పూజించి తీర్థప్రసాదాలను స్వీకరించి ఆ తర్వాత భోజనం చేస్తే జన్మజన్మల పాపాలు ప్రక్షాళనమవుతాయని నమ్మకం. ఆ రోజు యోగనిద్రకు ఉపక్రమించే విష్ణువు మళ్ళీ నాలుగు నెలల తర్వాత కార్తీక శుద్ధ ఏకాదశి నాడు మేల్కొంటాడంటారు. దానిని ఉత్థాన ఏకాదశి అంటారు. ఆ తర్వాత రోజు వచ్చే ద్వాదశినే క్షీరాబ్ధి ద్వాదశి అంటారు. ఈ నాలుగు నెలల కాలాన్నీ పవిత్రంగా పరిగణించి అందరూ చాతుర్మాస్యదీక్ష చేస్తారు.

# కోడిపుంజుల వాగుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మించడం పట్ల హర్షం

**-టిబిజికెఎస్ ఊకంటి ప్రభాకర్‌రావు**

*మణుగూరు రూరల్,జూన్ 28 ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం కూనవరం రైల్వే బ్రిడ్జి కోడిపుంజుల వాగుపై సింగరేణి సంస్థ రూ.98.5లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టి త్వరితగతిన పనులు పూర్తి కావడం పట్ల టిబిజికెఎస్ మణుగూరు బ్రాంచ్ ఊకంటి ప్రభాకర్‌రావు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక సర్పంచ్ ఏనిక ప్రసాద్,ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపూడి కోటేశ్వరరావుతో కలిసి బ్రిడ్జి నిర్మాణ పనులను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షకాల సమయంలో ఈ కోండిపుంజుల వాగు పొంగి ప్రవహిస్తుండటంతో అనేక ప్రమాదాలు సంభవించాయిని, మనుషులు,పశువులు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అనేక



ఉన్నాయన్నారు. బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం వలన సింగరేణి విధులకు హాజరయ్యే అదికారులకు,కార్మికులకు, ఆటోవాలలకు,స్థానిక గ్రామల ప్రజలకు అన్ని విధాలుగా సౌకర్యంగా ఉంటుందన్నారు. తమ సమస్యను యూనియన్ తరపున జడ్పిటిసితో కలిసి ప్రభుత్వ విప్, రేగాకాంతారావుకు తెలపడంతో ఆయన వెంటనే సింగరేణి అదికారులతో చర్చలు జరిపి నిధులు మంజూరు చేయించారన్నారు. సింగరేణి కార్మికుల,ప్రజల తరపున విప్ రేగాకు,సింగరేని యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ట్రాన్స్‌ఫార్మర్లు పగులగొట్టి రాగితీగ చోరీ

*కరకగూడెం,ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం కలవలనాగారం గ్రామం శివారు పరిధిలోని వ్యవసాయ పొలాల్లో గల రెండువిద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను మంగళవారం రాత్రి గుర్తు తెలియని దొంగలు పగులగొట్టి అందులోని రాగి తీగను దొంగిలించినట్లు కరకగూడెం విద్యుత్‌శాఖ ఏఈ నరేందర్‌రెడ్డి తెలిపారు.రాగితీగ విలువ సుమారు 30 వేల రూపాయలకు పైగా ఉంటుందని తెలిపారు.ఈ సంఘటన పై కరకగూడెం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# ఆయుర్వేదంలో మన ఆరోగ్యం

**డా.కుమారస్వామి**

*కరకగూడెం,ప్రభాతవార్త:*

ఆరోగ్యమే మహాభాగ్యము మనిషికి ఆదునిక ప్రపంచంలో వైద్యరంగంలో ఎన్నికొత్త విదానాల వస్తున్నప్పటికి,వ్యాదులు అలానే పెరుగుతున్నాయని అన్నారు.కాని భరతదేశంలో ప్రాచీన ఆయుర్వేదానికి ప్రత్యేకత ఉందని కరకగూడెం ఆయుర్వేద వైద్యులు డా,సిహెచ్ కుమారస్వామి అన్నారు.బుధవారం మండలంలోని కొర్నబెల్లి గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు 180 మందిని పరీక్షించి మంపదులు పంపిణీ చేశారు ఏఎన్ఎం పద్మ,ఎమ్ఎన్‌వో శ్రీనివాసరావు,ఆశ వర్కర్ సరిత పాల్గొన్నారు..




# మండలంలో విస్తృతంగా పర్యటించిన సూర్య

*అశ్వాపురం,జూన్28,ప్రభాతవార్త.*

ములుగు ఎమ్మెల్యే సీతక్క తపయుడు కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు ధనసరి సూర్య బుధవారం మండలంలో విస్తృతంగా పర్యటించారు.పార్టీ అధిష్టానం ఆదేశించిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన వర ంగల్ డిక్లరేషన్,హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ కరదీపికలను ప్రజలు అందజేశారు.జులై 2న నిర్వహించే రాజీవ్‌గాంధీ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటేషన్‌కు యువతీ యువకులను సన్నద్ధం చేశారు. కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ యూత్ అధ్యక్షులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పాల్గొన్నారు.



# అందరి సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు నిర్విరామంగా జరుగుతున్నాయి







## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి

భువనగిరి ప్రభాతవార్త: అందరి సహకారంతో జిల్లాలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్విరామంగా జరుగుతున్నాయని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ బుధవారం నాటికి జిల్లాలో రెండు సంవత్సరాల పదవీ కాలం పూర్తి చేసినందున జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, కలెక్టరేటు సిబ్బంది ఆయనను కలెక్టరేటు కాన్ఫరెన్స్ హాలులో సన్మానించి కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన అందరిని ఉద్దేశించి మాట్లాడుతూ.. జిల్లా కలెక్టరు నేతృత్వంలో ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయి నుండి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్విరామంగా జరుగుతున్నాయని అన్నారు. మండల స్థాయి అధికారులతో పాటు మండల స్పెషల్ ఆఫీసర్లను భాగస్వామ్యం చేయడంతో జిల్లాలోని 421 గ్రామపంచాయతీలు, 17 మండలాలు, 6 మున్సిపాలిటీలలో క్షేత్రస్థాయి నుండి సంక్షేమ కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా నిర్వహించ బడుతున్నాయని, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా గ్రామసీమలలో, మున్సి పాలిటీలలో మౌలిక సదుపాయాలు పెరిగాయని, స్వచ్ఛ సర్వేక్షణ్ నులు చురుకుగా సాగుతున్నా యని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ ద్వారా పచ్చదనం పెరిగిందని, ట్రాక్టర్ ట్రాలీల ఏర్పాటుతో పారిశుద్యం పనులు నిరాటంకంగా సాగుతున్నాయని అన్నారు. సంసద్ ఆదర్శ్ గ్రామ యోజన కింద మౌళిక వసతులు, కీనన జీవన సదుపాయాల కల్పనలో దేశంలోనే వడపర్తి, కొలనుపాక గ్రామాలు మొదటిగా నిలిచాయని, అలాగే వడపర్తి గ్రామంలో వంద శాతం సురక్ష బీమా చేయించడం జరిగిందని, బయట రాష్ట్రాల సాగి నోడల్ ఆఫీసర్ బృందాలు, ఈ గ్రామాలను సందర్శించి స్టడీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా అభివృద్ధిలో అందరి సహకారం మరువలేనిదని అన్నారు. జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టరు డి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. అదనపు కలెక్టరు దీపక్ తివారీ జిల్లాలో విజయవంతంగా రెండు సంవత్సరాల పదవీ కాలం పూర్తి చేసి మూడువ సంవత్సరం లోనికి అడుగుపెట్టిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, దీపక్ తివారీ మృదు బాషి, మితభాషి అని, ముఖ్యమంత్రి దత్తత గ్రామం వాసాలమర్రిలో అభివృద్ధి కార్యక్రమాలను దగ్గర ఉండి పర్యవేక్షిస్తున్నారని, అలాగే పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి కార్యక్రమాల పనులలో భాగంగా స్థల సేకరణలు పూర్తి చేసి వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు సకాలంలో పూర్తి చేయడంలో, డబుల్ బెడ్ రూమ ఇళ్లు, రైతువేదికల నిర్మాణ పనులలో ముఖ్యపాత్ర వహించారని, అతి కొద్ది సమయంలో జిల్లా అన్ని రంగాలలో ముందుండేలా చేశారని అన్నారు. జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు అదనపు కలెక్టరు దీపక్ తివారీ సేవలను ప్రశంసించారు.

# మధుబాబుకు ఎస్ఐ నుండి సీఐగా పదోన్నతి

-హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు



బొమ్మలరామారం ప్రభాతవార్త: మండల కేంద్రంలో ఎస్ఐగా సేవలందించిన మధుబాబుకు సీఐగా పదోన్నతి కల్పిస్తూ డిజిపి అంజన్‌కుమార్ యాదవ్ ఆర్డర్ కాపీని బుధవారం అందజేశారు. అనంతరం మండల ప్రముఖులు, వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. నరరూప రాకసుడు మర్రి శ్రీనివాస్ రెడ్డి ఉదాంతంలో ఇక్కడికి పోస్టింగ్‌పై వచ్చిన ఎస్సై మధుబాబు శ్రీనివాస్‌రెడ్డికి ఉరిశిక అమలు కావడానికి క్షేత్రస్థాయిలో నివేదికలు అందించి శిక్ష పడే విధంగా చేశారని మండలంలో అలాంటి సంఘటన జరగకుండా క్షేత్రస్థాయిలో పెట్రోల్ వెహికల్‌ను నిత్యం గ్రామాలలో రాత్రివేళ గస్తీ కాస్తు యువత గంజాయి, త్రాగుడు బానిసకు కాకుండా చర్యలు చేపట్టారని మండల ప్రజలు అన్నారు. ప్రజా ప్రతినిధులు, మండల ప్రజలు, సిఐ పదోన్నతులు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మరింత పదోన్నతులు భవిష్యత్తులో చేపట్టాలని వారు కోరారు.

# ఆర్థికాభివృద్ధికి తోడ్పాటుకే ఆజాదికామృత్

-పోచంపల్లిలో మగ్గం నైపుణ్య శిక్షణ కేంద్రం ప్రారంభం

-ప్రారంభించిన వీవర్ సర్వీస్ సెంటర్ తెలంగాణ ప్రాంత అధికారి అరుణ్‌కుమార్



భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త : పోచంపల్లి మండల కేంద్రంలో ఆజాదికామృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సమర్ధ వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమం బల్ల దుర్వాసుల ఇంటి ఆవరణంలో జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ వీవర్ సర్వీస్ సెంటర్ సంయుక్తంగా 45 రోజులు చేనేత మగ్గం నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మొత్తం 22 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వీవర్ సర్వీస్ సెంటర్ తెలంగాణ ప్రాంత అధికారి అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఇందులో 15 మందికి జనరల్ కేటగిరి .. మరో ఐదుగురు ఎస్సీ కేటగిరి, ఇద్దరు అసిస్టెంట్లు మొత్తం 22 మందితో 45 రోజులు పూర్తిగా మగ్గం నేర్పించే కార్యక్రమం జరుగుతున్నదని, శిక్షణ పొందుతున్నటువంటి ప్రతి ఒక్కరికి రోజుకు రూ.300ల చొప్పున స్టైఫండ్ ఇస్తూ అసిస్టెంట్‌లకు రోజుకు రూ.400లు చొప్పున స్టైఫండ్ ఇస్తూ మగ్గం నేర్చుకున్న తరువాత వారికి వృత్తిలో నైపుణ్యం పొందినట్లుగా ప్రశంసాపత్రంతో పాటు వారికి కావాల్సిన మగ్గం, లైటింగ్ సిస్టం రూ.30వేలు లోన్, లైటింగ్ సిస్టంకు రూ.15వేలు, మొత్తం రూ.45వేలతో 90 శాతం రాయితీతో ఈ సదుపాయం కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. నేరుగా వీవర్ సర్వీస్ సెంటర్ సహకారంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆజాదికామృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా చేనేత కళాకారులకు అలాగే చేనేత వృత్తిలో నైపుణ్యం పొందడం కోసమే నిర్వహిస్తున్నటువంటి యొక్క వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వం సహకారంతో నడుస్తుందని, పోచంపల్లి గ్రామంలో ఈ సహకారం అందిస్తున్నటువంటి వీవర్ సర్వీస్ సెంటర్ తెలంగాణ ప్రాంత అధికారి అరుణ్‌కుమార్, సిబ్బందికి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కొంతమందికే అందుతున్న పోడుభూముల పట్టాలు



చింతపల్లి, 28జూన్, ప్రభాతవార్త : దశాబ్దాలుగా పోడు భూముల సమస్య పరిష్కారానికి రంగం సిద్ధం అయ్యింది.ఆ భూములలో సాగులో ఉన్న గిరిజనులకు అటవీహక్కుల చట్టం 2006 ప్రకారం పట్టాలిచ్చేందుకు కార్యాచరణ మొదలైంది.పోడు భూముల సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గ్రామ సబ్ డివిజనల్ జిల్లాస్థాయి కమిటీలను ఏర్పాటు చేసింది.పోడు భూములకు హక్కు పత్రాలు ఇస్తామని గత నెలలో హడావుడి చేసిన రాష్ట్ర సర్కారు ఇప్పుడు కొందరికి పట్టాలిచ్చి ,మరికొందరికి ఇవ్వకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చింతపల్లి మండల పరిధి కొక్కిరాల గోరారం తండాలో సర్వేనెంబర్ 16లో సుమారు 26ఎకరాల 32గుంటల భూమిలో గత 40సంవత్సరాలనుండి తాతల కాలం నుండి పోడు భూములు సాగుచేసుకుని బతుకుతున్నామని,ప్రభుత్వం పట్టాలు ఇస్తుందని 146మంది ధరఖాస్తు పెట్టుకోగా ,27మందిని లబ్దిదారులుగా గుర్తించి కేవలం 8మందికి మాత్రమే పట్టాలు ఇవ్వడంతో ప్రభుత్వ అధికారులపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని రైతులు అంటున్నారు.ఈ మేరకు గత అక్టోబర్‌లో ఫారెస్టు, రెవెన్యూ,పంచాయితి రాజ్ అధికారులు గ్రామ స్థాయి కమిటీల సమక్షంలో ఎంక్వైరీ చేసి తండాలో పోడుభూమి పట్టాలకోసం ధరఖాస్తు చేసుకున్నవారిలో 27మందిని అసలైన లబ్దిదారులుగా గుర్తించి కేవలం 8మంది రైతులను మాత్రమే అర్హులుగా గుర్తించినట్లు తెలియడంతో మిగతా రైతులు నిరాశ చెందుతున్నారు. దశాబ్దాలుగా తాము పోడు భూములు సాగు చేస్తున్నప్పటికీ తమను అనర్హులుగా గుర్తించడంపై రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.అర్హులైన రైతులు నష్టపోకుండా పోడు భూములకు సంబంధించి గ్రామ సభ ద్వారా ఆమోదించి సబ్ డివిజనల్ స్థాయి కమిటీకి పంపిన క్లెయిమ్స్‌ను తిరిగి పరిశీలించాలని కలెక్టర్ ,ఆర్‌డీవో,ఎంఆర్‌ఓలను రైతులు వేడుకుంటున్నారు. ఇకనైనా ప్రభుత్వ ఉన్నత అధికారులు స్పందించి అర్హులైనవారిని గుర్తించి పోడుభూమి పట్టాలు అందించాలని గిరిజనులు కోరుతున్నారు.

# గాండ్లను వరించిన అదృష్టం

-ఏడోసారి చైర్మన్‌గా ఎన్నికైన నర్సింగరావు

-బీజేపీ శ్రేణుల్లో ఆనందం




రాజాపేట, ప్రభాతవార్త : రాజాపేట పాల సొసైటీ చైర్మన్‌గా వరుసగా ఏడోసారి గాండ్ల నర్సింగరావు ఎన్నికయ్యారు. బుధవారం ఎన్నికల అధికారి రాపోలు రామచంద్రారెడ్డి ఎన్నికలను నిర్వహించారు. మదర్‌డైరీ పరిధిలోని రాజాపేట సొసైటీ ఎన్నికలలో భాగంగా మొదటగా ఖాళీగా ఉన్న మూడు డైరెక్టర్ల స్థానాలను ఎన్నికలు జరుపుగా సందిల భాస్కర్‌గౌడ్, చిగుళ్ళ సిద్దులు, అనితలు ఎన్నికయ్యారు. అనంతరం చైర్మన్ స్థానానికి ఇద్దరు డైరెక్టర్లు గాండ్ల నర్సింహారావు, సందిల భాస్కర్‌గౌడ్‌లు పోటీ చేయగా 10 మంది డైరెక్టర్లు ఓటర్లు కాగా చెరో ఐదు ఓట్లు సమానంగా వచ్చాయి. దీంతో ఇరువురు ఒప్పందం మేరకు ఎన్నికల అధికారి రామచంద్రారెడ్డి లాటరీ తీయగా గాండ్ల నర్సింగరావుకు అదృష్టం వరించింది. దీంతో చైర్మన్‌గా గాండ్ల నర్సింగరావును ఎన్నికల అధికారి ప్రకటించి ధృవీకరణ పత్రం అందజేశారు. వరుసగా ఏడోసారి బిజెపికి చెందిన గాండ్ల నర్సింగరావు చైర్మన్‌గా ఎన్నిక కావడం పట్ల బిజెపీ శ్రేణుల్లో ఆనందం నెలకొంది. ఆయనను పలువురు అభినందించి సత్కరించారు. మిఠాయి తినిపించారు. సొసైటీ అభివృద్ధికి పాడి రైతుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించనున్నట్లు గాండ్ల నర్సింగరావు హామీ ఇచ్చారు.



# బెట్టింగ్‌లతో నష్టం..

- ఇంటి నుండి 8 నెలల క్రితం అదృశ్యమైన భర్త
- భార్య ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు
- అచూకీ గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగింత



**మిర్యాలగూడ క్రైం, జూన్ 28 ప్రభాతవార్త :** అన్‌లైన్ బెట్టింగ్‌లతో నష్టపోయి, బ్యాడ్ హ్యాబిట్స్‌తో అప్పులు పెరిగి 8 నెలల క్రితం ఇంటి నుండి అదృశ్యమైన ఓ భర్త అచూకీని టూటౌన్ పోలీసులు గుర్తించి బుధవారం కుటుంబ సభ్యులకు అప్పగించారు. టూటౌన్ ఎస్ఐ కృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎపిలోని గుంటూరు జిల్లా గామాలపాడుకు చెందిన సాంబయ్యకు నల్లగొండ జిల్లా కేంద్రం నివాసి అనూషకు మూడేళ్ల క్రితం వివాహమైంది. ఈ నేపథ్యంలో వీరు మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్‌పేటలో నివాసముంటున్నారు. అనూష స్థానిక ప్రైవేట్ స్కూల్లో టీచర్‌గా పనిచేస్తుందన్నారు. సాంబయ్య రైస్‌మిల్లులో అపరేట్‌గా పనిచేస్తున్నట్లు తెలిపారు. సాంబయ్య అన్‌లైన్ బెట్టింగ్‌లతో లక్షల్లో నష్టపోయినట్లు చెప్పారు. అర్థికభారం పెరిగి గతేడాది నవంబర్ 1వ తేదిన ఇంటి వద్దనే ఫోన్, డాక్యుమెంట్లను వదిలిపెట్టి వెళ్లిపోయినట్లు పేర్కొన్నారు. కాగా కుటుంబ సభ్యులు పలు చోట్ల వెతికిన అనంతరం ఈ ఏడాది జనవరిలో బార్య అనూష ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు. ఎట్టకేలకు అతనిని హైద్రాబాద్‌లో ఉన్నట్లు గుర్తించి పట్టుకుని వచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. కాగా సరైన అధారాలు లేనప్పటికీ శ్రమించి కేసును చేజ్ చేసిన ఎస్ఐ కృష్ణయ్య, హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లును సిఐ నర్సింహ్మారావు అభినందించారు.

## అర్హాత కలిగిన పేదలందరికి గృహలక్ష్మి పథకం వర్తింప చేయాలి




**మిర్యాలగూడ క్రైం, జూన్ 28 ప్రభాతవార్త :** అర్హాత కలిగిన పేదలందరికి ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి 120 గజాల చొప్పున ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్ డిమాండ్ చేశారు. బుధవారం మిర్యాలగూడ మండలంలోని వాటర్‌ట్యాంక్‌తండాలో జరిగిన సిపిఎం మండల కమిటి సమావేశానికి అయన హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వివిధ గ్రామాల నుండి వలస వచ్చి వేలాది మంది అద్దె ఇండ్లలో నివాసం ఉంటున్నారని, గత 20 ఏళ్లుగా పేదలకు ఎక్కడ ఇటి స్థలం ప్రభుత్వం కొనుగోలు చేసి పంపిణీ చేయలేదన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు లాటరీ తీసి లబ్ధిదారుల ఎంపిక చేసినప్పటికీ నేటి పంపిణీ చేయలేదన్నారు. గృహలక్ష్మి పథకంలో ఇస్తున్న 3లక్షలను 5లక్షలకు పెంచాలని, కేంద్ర ప్రభుత్వం 10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, పిల్లుట్ల సైదులు, శ్రీనివాస్‌రెడ్డి, గోవింద్‌రెడ్డి, బాబునాయక్, పొదిల శ్రీను, రామకృష్ణ, నాగేశ్వర్‌రావు, ద్రోణాచారి, లింగయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం చేనేతలకు ప్రత్యేకంగా చేనేత మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలి



**మిర్యాలగూడ రూరల్, జూన్ 28 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం చేనేతలకు ప్రత్యేకంగా చేనేత మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని, కేంద్రం రద్దు చేసిన చేనేత పథకాన్నింటిని పునరుద్దరించాలని పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు, బిసి జెఎసి సెక్రటరీ మారం శ్రీనివాస్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం 2014 తర్వాత రద్దు చేసిన చేనేత పథకాలను పునరుద్దరించాలని బిజెపి పార్లమెంట్ సభ్యురాలు బ ా ర తి బె ౕ న్ దీ ర ౦ భాయ్‌షాల్‌కు శాలువా కప్పి వినతిపత్రాన్ని తెలిపారు. పోచంపల్లి సహకార సంఘంలో చేనేత రంగ సమస్యల అధ్యయనం కోసం వచ్చిన అమెను కలిసిన పద్మశాలి చేనేత నాయకులు మారం శ్రీనివాస్‌పద్మశాలి, మాస్టర్ రివర్, శివకుమార్, రాష్ట్ర చేనేత కార్యదర్శి మిరియాల వెంకటేశం, శాబ్దుల్లాపూర్ రేగటి చేనేత సంఘం ఉపాధ్యక్షులు తిరందాస్ కనయ్యలు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా చేనేత పథకాలు 2014 నుండి అమలు చేయడం లేదని అవేదన వ్యక్తం చేస్తూ చేనేత సహకార సంఘాల్లో భారీగా వస్త్ర నిల్వలు పేరుకపోయి చేనేత కళాకారులకు పని లభించక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా చేనేత బడ్జెట్ కేటాయించడంతో అన్ని చేనేత పథకాలను పునరుద్దరించుకోవచ్చునన్నారు. ఈ సమావేశంలో మాస్టర్ వీవర్, గంజి బసవ లింగం, కుక్కల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి - తుమ్మల




**నార్కట్‌పల్లి, జూన్ 28 ప్రభాతవార్త**

అర్హులైన ప్రజలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలను అందజేయాలని డిమాండ్ చేస్తూ జూలై 3న ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హ ఆజరయి మాట్లాడారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చినప్పటినుండి పేద ప్రజలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలను ఇవ్వలేదని , వారు ఎన్నో ఇబ్బందులు పడుతున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆర్బాటంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రవేశ పెట్టి ఇప్పటివరకు కొన్ని ప్రాంతాల్లో పూర్తి చేయకుండా అందరికీ అందివ్వకుండా పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. ఇటీవలి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గృహలక్ష్మి పథకానికి ఇచ్చే మూడు లక్షలు ఏ విధంగా సరిపోతాయో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి రాజకీయ ఇత్తిడి లేకుండా అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని , కమిటీల ద్వారా లేదా గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటి సభ్యులు జిట్టా నగేశ్, అవిశెట్టి శంకరయ్య , పెంజర్ల సైదులు, మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, చిట్యాల మండల కార్యదర్శి అల్లూరి శ్రీను, రామస్వామి, లింగస్వామి, నారబోయిన శ్రీను, రాజయ్య , రవీంద్రచారి, మోహన్, బయ్యన్న, కొప్పు శ్రవన్, రవి, సత్తయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాబోయేది బిజెపి ప్రభుత్వమే - రవీందర్

**నార్కట్‌పల్లి, జూన్ 28 ప్రభాతవార్త :** రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆపార్టి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్ అన్నారు. ఇంటింటికి బిజె కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని మాంద్ర గ్రామంలో ఆయన స్థానిక నేతలతో కలిసి ప్రజల్లో తిరిగి వివరించారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రజారంజక పాలనలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టారని, అదే విధంగా గ్రామపంచాయితీలకు నేరుగా అభివృద్ధి ఫలాలను అందజేయడంవల్లనే నేడు గ్రామ పంచాయితీలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని ఆయన ప్రజలకు వివరించి చెప్పారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తరాల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుధ్దుడు, మల్లెబోయిన రమేశ్, బూతు అధ్యక్షుడు మల్లెబోయిన రామలింగయ్య, జెరిపోతుల లింగస్వామి, సీనియర్ కార్యకర్తలు గంజి గోవర్ధన్, మిర్యాల ధననుంజయ, పున్న వాసుదేవులు, జెరిపోతుల రమేశ్, హరీష్ రెడ్డి, మల్లెబోయని చిన్న , రామలింగయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## టి ఎమ్మార్పిఎస్ నియోజకవర్గ సదస్సును విజయవంతం చేయాలి



**దేవరకొండ, 28జూన్, ప్రభాతవార్త:** జులై 7వ తేదీన జరిగే టి ఎమ్మార్పిఎస్ దేవరకొండ నియోజకవర్గ సదస్సును విజయవంతం చేయాలని టి ఎమ్మార్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్ మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని స్థానిక ఐబిలో సమావేశం నిర్వహించి సదస్సుకు సంబందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు గడుస్తున్నా ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేయకుండా కాలయాపన చేస్తుందని ఆవేధన వ్యక్తం చేశారు. ఎబిసిడి వర్గీకరణ వల్ల దేశంలో మాదిగ, మాదిగ ఉప కులాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. తక్షణమే కేంద్రంలోఉన్న బిజెపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. దేవరకొండ పట్టణంలో జరిగే నియోజకవర్గ సదస్సుకు వివిద మండలాల అధ్యక్షులు ,ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలనిఎల్లేష్ మాదిగ కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎర్ర యాదగిరి, అంగడిపేట ఎంపిటిసి కర్ణయ్య, అందుగుల సైదులు మాదిగ, దర్శనం శివ, కొమ్ము ఉదయ్, వెంకటయ్య, అందుగుల కేశవులు, ఎల్లేటి నరసింహ, బోడ నాగరాజు, అనంద్, అంజి, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ

**దేవరకొండ, 28జూన్, ప్రభాతవార్త:** జూలై 3వరకు కాంగ్రెస్ పార్టీ నిర్వహించే రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలలో యువతీ యువకులు, విద్యార్థులు పాల్గొని బహుమతులు గెలుచుకోవాలని ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గం నాయకులు నేనావత్‌కుమార్ నాయక్ పిలుపునిచ్చారు. అన్‌లైన్ క్విజ్‌కు సంబందించి పోస్టర్లను బుధవారం పట్టణంలోని గాయత్రి ఒకేషనల్ జూనియర్ కళాశాల, సత్యసాయి డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో కలిసి విడుదల చేశారు. అనంతరం ఈ పోటీలకు సంబందించిన వివరాలను తెలియజేసి విద్యార్థులతో ఆన్‌లైన్ రిజిస్ట్రేన్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలలో పాల్గొని గెలుపొందినవారికి నియోజకవర్గ వారిగా బహుమతులు అందజేస్తారని తెలిపారు. అత్యధికంగా యువకులు ఈ పోటీలలో పాల్గొని విజయవంతం చేయాలని కుమార్‌నాయక్ కోరారు. ఈ పోటీలు ఉదయం 10గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు ఆన్‌లైన్‌లో కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు సక్కు నాయక్, మోతీలాల్, రాంరెడ్డి, అంజి, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*మునగాల, జూన్ 28 (ప్రభాతవార్త)*

గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయితీ ఉద్యోగ, కార్మిక సంఘాల జెఏసి ఆధ్వర్యంలో ఎంపీవో భూపాల్‌రెడ్డికి సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ గ్రామపంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, పిఆర్‌సిలో నిర్ణయించినవ బేసిక్ ప్రకారం పంచాయితీ సిబ్బందికి రూ. 19500 చెల్లించాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని పలు డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు బండారు గురవమ్మ, రాములమ్మ, మౌనిక, మామిడి వెంకన్న, శ్రీను, రఘు, బజారు, ముత్తయ్య, వీరబాబు, సైదులు, నాగరాజు, సీతారాములు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.



# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సాధనకు ఉద్యమించాలి

*నడిగూడెం, జూన్ 28 (ప్రభాతవార్త)*

ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సాధనకై జూలై 3న జరపతలపెట్టిన ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం రేఖ తిరపయ్య అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు కొనుగోలు చేయించి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. గృహలక్ష్మి పథకం కింద రూ. 5 లక్షలు ఇవ్వాలన్నారు. ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని, ఎరువులు, విత్తనాలు ఉచితంగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కొరట్ల శ్రీనివాస్, లతీఫ్‌బాబు, బీరవల్లి సుధాకర్‌రెడ్డి, వ్యకాస మండల కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, హనీఫ్, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# విద్యాపేరుతో వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*



ఎన్ఎస్‌యూఐ స్టేట్ ప్రెసిడెంట్ వెంకట్ బల్మూర్, జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ల పిలుపుమేరకు ప్రైవేటు పాఠశాలల్లో రకరకాల ఫీజుల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యాహక్కు చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులందరికి పాఠ్య పుస్తకాలు యూనిఫాం పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ మండల విద్యాధికారి కార్యాలయంలో (ఎంఈవో) ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా కొంతమంది ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని, ప్రభుత్వ పాఠశాలల్లో ముఖ్యంగా నోట్‌పుస్తకాలు పంపిణీ చేయాలని, ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సబ్జెక్ట్ టీచర్లను ఏర్పాటు చేయాలని, ఆత్మకూరు (ఎం) మండల ఎస్ఎస్‌సీ మార్చి -2023లో ఫలితాలు జిల్లాలో చివరి స్థానంలో ఉన్నదని, దానికి కారణాలు కొన్ని చోట్ల సబ్జెక్ట్ టీచర్లు లేరని, ఉన్న చోట కొంతమంది సిలబస్ పూర్తి చేయలేదని, మా దృష్టికి వచ్చిందని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్‌కుమార్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఏలగందుల మహేష్, ఎన్ఎస్‌యూఐ మండల నాయకులు యాస సుభాష్, గడ్డం హరీష్, బొంగు హర్ష, కోరే మహేష్, దిగోజు భరత్, చేపురి సాయి, ఉగ్గే ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి

*నాగార్జున సాగర్, జూన్28, ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్ విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సాగర్ సిఐ బీసన్న ఆధ్వర్యంలో బుధవారం మత పెద్దలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మత పెద్దలను ఉద్దేశించి మాట్లాడుతూ తొలి ఏకాదశి బక్రీద్ పండుగలు ఒకే రోజు రావడం జరిగిందని అందుకు అనుగుణంగా వారి వారి పండుగలను ఏ ఇబ్బందులు లేకుండా శాంతియుతంగా జరుపుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేష్ సిబ్బంది ఉన్నారు.

## మాటూరు గ్రామంలో ఇంటింటి బిజెపీ కార్యక్రమం

*మోటకొండూర్, ప్రభాతవార్త :*

మోటకొండూర్ మండల పరిధిలోని మాటూరు గ్రామంలో బూత్ నెంబర్ 219,220లో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదగాని హరిశంకర్‌గౌడ్ పాల్గొని మాట్లాడుతూ .. ఈ సంవత్సరాల్లో ప్రధాని మోదీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, తెలంగాణలో బీజేపీని ఆదరించాలని రాబోయే రోజులలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి పిసరి తిరుమల్‌రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బైరుపాక స్వామి, భువనగిరి పార్లమెంట్ సోషల్‌మీడియా కో.కన్వీనర్ సుదగాని ఉదయ్‌కిరణ్‌గౌడ్, బూత్ అధ్యక్షులు బొడ్డు వీరమల్లేష్, నల్లమాస సాయిలుగౌడ్, బీజేపీ నాయకులు బైరుపాక ఉప్పలయ్య, వాకిటి రంగారెడ్డి, వాకిటి సత్తిరెడ్డి, అంబాల వెంకటేష్, పొన్నగాని నర్సింహులు, అంబాల మణికంఠ, బీజేవైఎం నాయకులు అన్నే అనిల్, జన్నే రాము, పల్లె నరేందర్‌గౌడ్, కర్రె వంశీ, గువ్వ గణేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# పాల సంఘం చైర్మన్‌గా గడ్డం నాగరాజ్ ఎన్నిక

*ఆలేరు, జూన్ 28, (ప్రభాతవార్త):*



ఆలేరు పట్టణ కేంద్రం రాఘవపురం గ్రామంలో సురభి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం బుధవారం రోజున ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారిగా పాపకారి మాదవరెడ్డి అధ్యక్షతన జరిగిన ఎన్నికల్లో గడ్డం నాగరాజు చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ముగ్గురు డైరెక్టర్లుగా కాయితి వెంకట నరసింహారెడ్డి, బొంకూర్ సంంతోష్‌లు ఎన్నికయ్యారని, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనా చైర్మన్ మాట్లాడుతూ పాడి రైతుల అభివృద్ధి కోసం కృషి చేస్తారని అన్నారు. అనంతరం చైర్మన్‌గా ఎన్నికైనా నాగరాజును నూతన డైరెక్టర్లను ఘనంగా సన్మానించారు.

## రైతుబంధు నిధులు విడుదల చేయడంతో హర్షం

*ఆలేరు, జూన్ 28, (ప్రభాతవార్త):*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు వానాకాలం 2023 పథకం ద్వారా రైతుల ఖాతాలో పెట్టుబడి సాయం, ఇతర వ్యవసాయ పనుల కొరకు నిదులు జమ చేయడంతో యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్‌టీఏ మెంబర్ పంతం కృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిదులు జయ చేయడం ద్వారా రైతులు ఆర్థిక ఇబ్బందులు లేకుండా పంటలు పండించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంటల సాగుకు ఆర్థిక సాయం అందించినందుకు రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. రైతులు అంత కేసీఆర్‌కు రుణపడి ఉంటారని, రేపు జరగబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానికి పట్టం కడతారని దీమా వ్యక్తం చేశారు.

## ప్రశాంతమైన వాతావరణంలో బక్రీద్ వేడుకలను నిర్వహించుకోవాలి : ఎసిపి మొగిలయ్య

*చౌటుప్పల్, జూన్ 28 (ప్రభాతవార్త)*



ప్రశాంతమైన వాతావరణంలో బక్రీద్ వేడుకలను నిర్వహించుకోవాలని చౌటుప్పల్ ఎసిపి మొగిలయ్య సూచించారు. బుధవారం స్థానిక ఎసిపి కార్యాలయ ఆవరణలో ముస్లీం సోదరులు, అఖిలపక్ష నాయకులతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బక్రీద్ నిర్వాహాపై పలు సూచనలు చేశారు. ఆ కార్యక్రమంలో ఇన్స్‌పెక్టర్ దేవేందర్, పీస్ కమిటీ సభ్యులు, ముస్లీం సోదరులు తదితరులున్నారు.

# స్వర్ణభారతి ట్రస్టు ఆధ్వర్యంలో పేద విద్యార్థికి చేయూత

*కోదాడ రూరల్, జూన్ 28 ప్రభాతవార్త*



ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు స్వర్ణభారతి ట్రస్టు ఆధ్వర్య ంలో చేయూతనందిస్తామని ట్రస్టు అధ్యక్షుడు గాధంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పట్టణంలోని భారతి పబ్లిక్ స్కూల్‌లో ఆరవ తరగతి చదువుతున్న ఆర్యవైశ్య పేద విద్యార్థి లోహిత్‌కు దాతలు వెంపటి ప్రసాద్, కెనడాలో ఉంటున్న వారి కుమారుడు సాయి నితీష్, కూతురు శ్రీలౌక్యల ఆర్థిక సహాయంతో పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలను ట్రస్టు సభ్యులతో కలిసి అందజేసి మాట్లాడారు. పేద విద్యార్థులు దాతలు అందజేస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదని, ప్రతిభ కలిగిన విద్యార్థులకు తమ ట్రస్టు ఆధ్వర్యంలో ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రిప్రగడ శ్రీధర్‌రావు, ఇరుకుళ్ల చెన ్నకేశవరావు, యాదా సుధాకర్, రంగా ముత్తేశ్వరరావు, నల్లకండం సాంబశివరావు, పత్తి నరేందర్, గుడుగుంట్ల సాయి, బండారు శ్రీనివాసరావు, పందిరి సత్యనారాయణ, వెంపటి ప్రసాద్, పైడిమర్రి రామారావు, శ్రీరంగం లక్ష్మణ్, జగిని ప్రసాద్, ఉప్పలవంచు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రతిష్టను ఇనుమడింపజేసిన రాజనీతిజ్ఞుడు పివి

*కోదాడ రూరల్, జూన్ 28 ప్రభాతవార్త*



సరళీకృత ఆర్థిక విధానాలను అమలు చేసి దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసిన మహనీయుడు మాజీ ప్రధాని పివి నర్సింహరావు అని బిఆర్ఎస్ యువజన నాయకులు బొల్లం కళ్యాణ్ పేర్కొన్నారు. బుధవారం మాజీ ప్రధాని, తెలంగాణ ముద్దుబిడ్డ పివి నర్సింహరావు జయంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పివి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కష్టాల్లో ఉన్నప్పుడు ప్రధాని పగ్గాలు చేపట్టి దేశ ఆర్థిక వ్యవస్థను సంస్కరణలతో గట్టెక్కించిన రాజనీతిజ్ఞుడని పేరొ ్కన్నారు. ఆయన దేశానికి అందించిన సేవలను దేశ ప్రజలందరూ స్మరించుకోవాలన్నారు. తెలంగాణ బిడ్డగా దేశానికి అందించిన సేవలను మరువలేనివన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆయనపై గౌరవంతో ప్రతిష్టాత్మకంగా ప్రపంచ వ్యాప్తంగా ఆయన ఖ్యాతిని వ్యాపింపజేశారన్నారు. ఆయన కుమార్తె వాణిదేవిని పట్టభద్రుల మ్మెల్సీగా పోటీ చేయించి గెలిపించారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు, వెంపటి మధుసూదన్, డాక్టర్ బ్రహ్మం, మైసా రమేష్, అపర్ణ వెంకట్, పోటు రంగారావు, సంపెట ఉపేందర్‌గౌడ్, బత్తుల ఉపేందర్, ముస్తఫా, మేకపోతుల సత్యనారాయణ, మాదాల ఉపేందర్, తమలపాకుల లక్ష్మీనారాయణ, విద్యార్థి విభాగం నాయకులు వంశీ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన గీత కార్మికులందరికీ లైసెన్స్‌లు

*కోదాడ రూరల్, జూన్ 28 ప్రభాతవార్త*



కోదాడ నియోజకవర్గంలో అర్హులైన గీత కార్మికులందరికీ లైసెన్సులు ఇచ్చేందుఎకు కృషి చేస్తానని కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కెఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని దొరకుంట గ్రామంలో గీత కార్మికులకు కొత్త లైసెన్సులు మంజూరు చేయించి పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్. మంత్రులు జగదీష్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌ల సహకారంతో అర్హులందరికీ లైసెన్సులు అందజేసేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర ్భంగా పలువురికి కొత్త లైసెన్సులు అందజేశారు. అనంతరం కెఎల్ఎన్ ప్రసాద్‌ను గౌడ సంఘం కులస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కొమ్మగాని వెంకటేశ్వర్లు, గుర్రం కృష్ణ, పెద్ద కృష్ణ, కొమ్మగాని పాపయ్య, ఐల రమేష్, ఉపేందర్, శ్రీనివాస్, పృధ్వీ, సూర్యనారాయణ, లచ్చయ్య, పూర్ణచందర్‌రావు, రాములు, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌బిఐ క్విజ్ పోటీల్లో గెలుపొందిన గోండ్రియాల విద్యార్థులు

*అనంతగిరి, జూన్ 28 ప్రభాతవార్త*



ఆర్‌బిఐ ఆలిండియా ఫైనాన్షియల్ లిటరసీ క్విజ్‌లో భాగంగా కోదాడ ఎస్‌బిఐ శాఖ ఆధ్వర్యంలో కోదాడ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కి ్వజ్ పోటీల్లో మండల పరిధిలోని గోండ్రియాల ఉన్నత పాఠశాల విద్యార్థులు మోతుకూరి దివ్యశ్రీ, అంగడాల రమ్యశ్రీలు ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు హరికిషన్‌రావు, మెంటర్ మండవ ఉపేందర్, ఉపాధ్యాయులు విజేతలను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోదాడ డివిజన్ స్థాయిలో జరిగిన పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన ప్రధానోపాధ్యాయులు

*మునగాల, జూన్ 28 ప్రభాతవార్త*



ఆర్‌బిఐ ఆలిండియా ఫైనాన్షియల్ లిటరసీ క్విజ్‌లో భాగంగా మునగాల ఎస్‌బిఐ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కి ్వజ్ పోటీల్లో మండల పరిధిలోని కొక్కిరేణి ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థులు వాసా నిఖిల్, రెడ్డెబోయిన పవన్‌లు ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ ్యాయురాలు పద్మావతి, ఉపాధ్యాయు లు విజేతలను అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మునగాల, నడిగూడెం మండలాల నుండి 12 పాఠశాలల నుండి 24 మంది విద్యార్థులు పాల్గొన్న పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారస్తులకు సహకరించాలి

*కోదాడ టౌన్, జూన్ 28 ప్రభాతవార్త*



రోడ్ల వెంబడి చిన్న చిన్న బండ్లు పెట్టుకుని బతుకుతున్న వీధి వ్యాపారస్తులకు పోలీసు వారు సహకరించాలని బిఆర్ఎస్‌కెవి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నయీం అన్నారు. బుధవారం కోదాడ పట్టణానికి నూతన సీఐగా రాము వచ్చిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు పక్కన పండ్లు విక్రయించే వ్యాపారస్తులందరూ దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారని వారి పట్ల పెద్ద మనసు చేసుకుని సహకరించాలని కోరారు. ట్రాఫిక్‌కు ఏ మాత్రం అంతరాయం కలగకుండా తమ వ్యాపారాలు నిర్వహించుకుంటామని ఈ సందర్భంగా వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార ్యక్రమంలో ఉపాధ్యక్షురాలు సలీమా, కోశాధికారి బషీర్, సలీం తదితరులు పాల్గొన్నారు.

## మురికి నీటితో ఇబ్బందులు

*అనంతగిరి, జూన్ 28 ప్రభాతవార్త*

డ్రైనేజి కాలువ నుండి వస్తున్న మురుగు నీటిఇతో పంట పూర్తిగా దెబ్బతింటుందని మండల పరిధిలోని పాలారం గ్రామానికి చెందిన రైతు మట్టపల్లి సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలోని 6వ వార్డులో ఇండ్లలో వాడిన వ్యర్థపు నీరు డ్రైనేజి కాలువ గుండా తన పంట పొలంలోకి వస్తున్నాయని, దీంతో పంట దిగుబడపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. తన పంట పొలంలో నాట్లు వేసేందుకు కూలీలు నిరాకరిస్తున్నారని దీని ద్వారా ప్రతి ఏడాది పంట నష్టం వాటిల్లుతుందన్నారు. ఇదే విషయమై స్థానిక సర్పంచ్‌కు, కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా వారు స్పందించడం లేదన్నారు. అధికారులు స్పందించి డ్రైనేజి నీటిని వేరే చోటికి మళ్లించేలా చర్యలు తీసుకోవాలని, ఎంటకు ఎటువంటి నష్టం లేకుండా న్యాయం చేయాలని రైతు కోరారు.

## మన ఊరు - మన బడి పనుల పరిశీలన

*నడిగూడెం, జూన్ 28 ప్రభాతవార్త*



మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాలలో బుధవారం మన ఊరు - మన బడి పనులను ఎంఈవో సలీం షరీఫ్ పరిశీలించారు. మూడు తరగతి గదులు, సంపు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. పనులు వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. తరగతి గదుల నిర్మాణంతో విద్యార్థుల ఇబ్బందులు తొలగనున్నాయి. మన ఊరు - మన బడి కింద నిధులు మంజూరు కావడంతో పాఠశాలల్లో సౌకర్యాలు కలగనున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరి తదితరులు పాల్గొన్నారు.

## 108 వాహన సదుపాయం కల్పనకు మంత్రి హామీ

*నడిగూడెం, జూన్ 28 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో 108 వాహన అంబులెన్స్ సదుపాయం కల్పించేందుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు హామీ ఇచ్చినట్లు ఎన్ఆర్ఐ జలగం సుధీర్ తెలిపారు. ట్విట్టర్‌లో పోస్టు చేయగా మంత్రి స్పందించినట్లు సుధీర్ తెలిపారు. 108 వాహన సదుపాయం లేకపోవడంతో మండల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నందున మంత్రికి తెలియజేసినట్లు ఆయన పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించి వాహన సదుపాయం కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు సుధీర్ తెలిపారు.

# పెన్షనర్స్ జేఏసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన

భువనగిరి ప్రభాతవార్త:

పెన్షనర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెన్షనర్స్ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. పెన్షనర్లకు ప్రతినెల 1వ తేదీన పెన్షన్లు అందజేయాలని, పెన్షనర్లకు ఎంప్లాయిస్ హెల్త్ కార్డులు, అన్ని కార్పొరేట్ హాస్పిటల్‌లో ఆమోదించాలని, పెన్షనర్లకు కూడా తెలంగాణ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, మెడికల్ అలవెన్స్ ను రూ.600 నుండి రూ.2000 పెంచాలని, రెండవ పిఆర్సి కమిషన్ వెంటనే నియమించాలని, ఇవ్వాల్సిన డిఏ బకాయిలను వాయిదాలలో కాకుండా ఏక మొత్తంగా ఇవ్వాలని, ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో వెల్నెస్ సెంటర్లను ఏర్పాటు చేయాలని, ప్రతి నియోజకవర్గంలో పెన్షనర్లకు విశ్రాంతి భవనములను ప్రభుత్వం నిర్మించాలని డిమాండ్లతో కూడిన వినతిపత్రం బుధవారం అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి అందజేశారు. ఈ ధర్నా



కార్యక్రమంలో నాయకులు బండారు రవివర్ధన్, కడారు రమేష్‌బాబు, బొమ్మకంటి బాలరాజు, యమగాని బుగ్గయ్య, డి.బాలనర్సయ్య, ఎం.బాలేశ్వర్, నర్సయ్య, జి.జగన్‌మోహన్, జి.సతీష్, వై.పురుషోత్తం రెడ్డి, జి.లక్ష్మీనారాయణ, వి.యాదగిరి, ఎస్.బాల బాలకిషన్, పి.శంకర్‌రెడ్డి, వి.బాల్‌రెడ్డి, కే.బిక్షపతి, ఎం.సాంబయ్య గౌడ్, ఎన్.లచ్చయ్య. కే.సీనారెడ్డి, వి.రాజారాములు, వి.శ్రవణ్‌కుమార్, జి.రాములు తదితరులు పాల్గొన్నారు.

# పశుమిత్రలకు ప్రభుత్వం కనీస వేతనం ఇవ్వాలి

## -సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

భువనగిరి ప్రభాతవార్త:

పశుమిత్రలకు ప్రభుత్వం కనీస వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ పశుమిత్రల యూనియన్(సిఐటియు) జిల్లా కమిటీ సమావేశం జరిగింది. అనంతరం స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పశుమిత్ర యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ పరిధిలో పనిచేస్తున్న పశుమిత్రలకు వేతనం నిర్ణయించాలని, ఉద్యోగ భద్రత కల్పించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. పశుమిత్రులతో మూగ జీవాలకు ఆరోగ్యపరమైన సేవలు గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రభుత్వం చేయించుకుంటున్నదని తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 2500 మంది, జిల్లా వ్యాప్తంగా 106 మంది సేవలు అందిస్తున్నారని, ఇందుల మహిళలే ఉన్నారని వీరికి ఐకేపీ ద్వారా ట్రైనింగ్ ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వము ఎలాంటి పారితోషికాలు నిర్ణయించకుండా పశుమిత్రులుగా నియమించారని తెలియజేశారు. వీరికి తన ఊరుతోపాటు సబ్ సెంటర్ పరిధిలోని జంతువులకు రాత్రనక, పగలనక సేవలు అందిస్తున్నారని చాకిరి చేయించుకోవడం తప్ప ఏమి ఇవ్వడం లేదని ఆవేదన



వ్యక్తం చేశారు. వీరికి ప్రభుత్వమే బాధ్యత తీసుకొని వేతనం నిర్ణయించెయ్యాలని కోరారు. ప్రభుత్వ దృష్టికి పుశుమిత్రల సమస్యలు తీసుకెళ్తామని ఎంఎల్ఏ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, తెలంగాణ పశుమిత్ర యూనియన్(సిఐటియు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వరలక్ష్మి, బోద భాగ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీలత, జిల్లా సహాయ కార్యదర్శి శిరీష, నాయకురాల్లు వసుధ, లలిత, రామనుజమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీల సంక్షేమాన్ని విస్మరించిన కేసీఆర్ ప్రభుత్వం

## -జిల్లా అధ్యక్షుడు చీరందాస్ ధనుంజయ

భువనగిరి ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం నూతన జిల్లా కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం స్థానిక శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు రామ శ్రీనివాస్, బూర మల్లేశం, జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కుల దైవం మార్కొండయ స్వామికి స్వర్గీయ కొండ లక్ష్మణ బాపూజీ చిత్రపటానికి పులమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చీరందాస్ ధనుంజయ మాట్లాడుతూ.. పద్మశాలీలు విద్యా ఉద్యోగ రాజకీయ ఉపాధి రంగాల్లో అత్యంత వెనుకబడి ఉన్నారని తెలంగాణ స్వరాష్ట్రంలో ప్రభుత్వం పద్మశాలిల సంక్షేమ అభివృద్ధిని విస్మరించిందని ఆరోపించారు. త్వరలోనే జిల్లాలోని అన్ని మండలాలలో ఉన్న పద్మశాలీల నేతన్నల సమస్యలపై జిల్లా పర్యటన చేపట్టనున్నట్లు తెలిపారు. నేతన్నలకు సిరిసిల్ల తరహాలో ప్రభుత్వం ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వము కులవృత్తుల సంక్షేమానికి అందిస్తున్న ఫలాలు కొన్ని బీసీ కులాలకే పరిమితయ్యాని చేతివృత్తిలో ఆధారపడి జీవిస్తున్న నేతన్నలకు ప్రభుత్వమే సహాయం అందడం లేదని అన్నారు. ఇటీవల ప్రకటించిన బీసీ రుణాలలో పద్మశాలీల కటుంబాలకు అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఏ ప్రభుత్వమైనా పద్మశాలీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటూ ఎన్నికల అనంతరం విస్మరించడం జరుగుతుందని, పద్మశాలీలు ఇప్పుడైనా మేల్కొని



మన మక్కులను మన ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. సంఘానికి నేతన్నలకు అండగా ఉంటానని కుల బంధువులకు ఎలాంటి సమస్య వచ్చిన పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. జిల్లా సమస్యలను రాష్ట్ర కమిటీతో చర్చించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు చింప నాగభూషణం, కార్యనిర్వాహక అధ్యక్షుడు తడక రమేష్, ఉపాధ్యక్షులు ఆలేప్ల బాల్ లింగం, అంకం మురళి, కైరంకొండ సుధీర్, ఖడ్గం వెంకటేష్, బేతి రాములు, ఐటిపాముల రవీందర్, పాశికంటి లక్ష్మీనరసయ్య, ప్రధాన కార్యదర్శి రాపోల్ వీర మోహన్, కోశాధికారి బింగి రాములు, ఆర్గనైజ్ సర్ కార్యదర్శి చెట్టిప్రోలు శ్రీధర్, ప్రచార కార్యదర్శి గుజ్జా అశోక్, కార్యదర్శులు గడ్డం నరసింహ, పద్మశాలి సంఘం సభ్యులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# నమిలలో ఇంటింటికి బిజేపీ కార్యక్రమం

రాజాపేట, ప్రభాతవార్త :

రాజాపేట మండలం నేమిల గ్రామంలో బూత్ నెంబర్ 96,97లో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇంటింటికి బిజేపీ కార్యక్రమం బుధవారం చేపట్టారు. ప్రధాని మోదీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ తెలంగాణలో బిజేపీని ఆదరించాలని కోరారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా గ్రామసర్పంచ్ మమతా రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వ, పోషంగల జాంగిర్, జట్ట సిద్దులు, పులి జాంగిర్, నీల శేఖర్, మార్కశివ, దొంకేన సంపత్, జన్నే కర్ణాకర్, పూతర్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పడాల శ్రీనివాస్

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన నక్కల బాల మల్లయ్య అనారోగ్యంగా ఇటీవల మరణించడంతో వారి కుటుంబసభ్యులను పరామర్శించి బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్ రూ.5వేలు, అతని కుమారుడు వెంకటేష్‌కు ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజేపీ మండల అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ, బిజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, టౌన్ వార్డు సభ్యులు 5వ వార్డు సోమొల్ల కరుణాకర్, 7వ వార్డు మెంబర్ కోట విజయ్, బూత్ అధ్యక్షులు తరుణి శ్రీహరి, ఆకుల భాస్కర్, గుండెబోయిన మల్లయ్య, చంద్‌పాషా, వై.ఆంజనేయులు, వై.భాను, కే.వేణు, లక్ష్మయ్య, బి.కిరణ్, బి.కృష్ణా, కే.వంశీ, డి.వంశీ, వై.అనిల్, పి.రాజు, ప్రవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో స్టీల్ గ్లాసులను పంపిణీ చేసిన షేక్ షాదుల్లా

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు తుర్కపల్లి గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి షేక్ షాదుల్లా విద్యార్థులకు స్టీల్ గ్లాసులను పంపిణీ చేశారు. పాఠశాలలో వారానికి మూడు రోజుల పాటు విద్యార్థులకు అందించే రాగి జావాను ప్లాస్టిక్ గ్లాసులలో తాగడం చూసి వారి ఇబ్బందులను తెలుసుకుని విద్యార్థులకు స్టీల్ గ్లాసులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు షాదుల్లాకు ధన్యవాదాలు తెలిపారు.

# ఎస్‌బిఐ క్విజ్ పోటీలో తుర్కపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మొదటి స్థానం

తుర్కపల్లి, ప్రభాతవార్త :



రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా వారిచే మండల స్థాయిలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత క్విజ్ ఇండియా పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మన్నె వారి తుర్కపల్లికి చెందిన 10వ తరగతి విద్యార్థులు కే.యూన్సీ, పి.విజయ్‌లు ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా వారిచే రూ.5వేలు బహూకరించారు. విద్యార్థులను ఉపాధ్యాయులు కే.వెంకటాచారి, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థి షేక్ షాదుల్లా వారికి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు

# యాదవులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలి

**భువనగిరి, ప్రభాతవార్త :**

అన్ని రంగాలలో వెనుకబడ్డ యాదవులను ప్రభుత్వం ఆదుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా యాదవ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న యాదవులు బుధవారం జిల్లా కేంద్రంలో సమావేశమై నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తమ జాతికి ఎంతో న్యాయం జరుగుతుందని ఆశించామని, కానీ న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసిఆర్ వెనుక బడ్డ తమ జాతి అభివృద్ధికి ప్రత్యేక సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం జిల్లా యాదవ నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా పుట్ట వీరేష్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి సిరబోయిన వెంకటేష్‌యాదవ్, ఉపాధ్యక్షులుగా వేల్పుల యధ మల్లయ్యయాదవ్, గుండెబోయిన సురేష్‌యాదవ్, మేకల బాలకృష్ణ, కార్యదర్శిగా పోతుల వెంకటేష్, జక్కుల వెంకటేష్, సహాయ కార్యదర్శులుగా బింగి జంగయ్యయాదవ్, బోయిన పరమేష్‌యాదవ్, కవట స్వామి, రాచకొండ కృష్ణ, జంగా శ్రీనివాస్, దేగల స్వామి, కో.ఆర్డినేటర్‌గా అవిశెట్టి రమేష్, అధికార ప్రతినిధిగా గుద్దేల శ్రీనివాస్, జల్లు రాజు, నర్సింహా, జిల్లా కార్యవర్గ



సభ్యులుగా ఒగ్గు కృష్ణయాదవ్, పెరబోయిన నర్సింహా, ఎర్రబోయిన రమేష్, జమ శ్రీనివాస్‌లను నియమించారు. ఈ కార్యక్రమంలో సోమనబోయిన సుధాకర్‌యాదవ్, తోట్ల స్వామియాదవ్, బెల్లీ చంద్రశేఖర్‌యాదవ్, శెట్టి బాలయ్య యాదవ్, కొనపూరి కవిత రాములు, మాజీ ఎంపీపీ వెంకటేష్ యాదవ్, నక్కల లక్ష్మీనారాయణయాదవ్, నరాల వెంకట్‌స్వామి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎదురుచూపులు ఇంకెన్నాళ్ళు

**-ఆరో ఆరు నెలలో ముగియనున్న పదవి కాలం**

**-మచ్చుకైన కనిపించని ఏకగ్రీవ నజారాన**

**-సర్పంచ్‌లకు తప్పని ఎదురుచూపులు**

**-రూ.59.25 కోట్ల నిధుల బకాయిలు**




**గుండాల ప్రభాతవార్త:**

మరో ఆరు నెలల్లో పదవి కాలం ముగుస్తున్న ఏకగ్రీవ నజారానకు అతిగతి లేకుండా పోయింది. వివరాల్లోకి వెళితే ప్రశాంతవాతావరణంలో ఏకగ్రీవంగా ఎన్నికలు నిర్వహించుకుంటే ప్రభుత్వం నజరానాలు ప్రకటించింది. ఎన్నికలు నిర్వహించి నాలుగేళ్ల గడిచిపోతున్నా మరికొద్ది నెలల్లో పదవి కాల ముగుస్తున్న సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నేటికి కార్యరూపందాల్చక పోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికలు జరుపుకున్న పాలకవర్గాల నుండి సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 2019 జనవరి నెలలో ఎన్నికలు నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామాలకు రూ.10లక్షలతో పాటు ఎమ్మెల్యేగా గ్రాంటు కింద మరో రూ.15లక్షలు సదరు గ్రామాలకు అందనున్నట్లు ప్రకటనలు వెలువడడంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో 237 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. ఇందుకుగాను ప్రభుత్వం నుండి సుమారుగా రూ.59.25 కోట్లు గ్రామ పంచాయతీలకు విడుదల కావాల్సి ఉంది. ఏండ్లు గడిచిపోతున్నా ఏకగ్రీవ నజరాణాలకు అతిగతిలేకుండా పోవడంతో సదరు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ప్రభుత్వం నుండి నిధుల రాక కోసం నిరీక్షణలు చేయక తప్పదంలేదు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను ఏకగ్రీవంగా జరుపుకుంటే ప్రభుత్వం నుండి ఏకగ్రీవ నజరాణ సుమారు రూ.25లక్షలు వస్తే తమ గ్రామాల్లో అనేక సంక్షేమ అభివృద్ధి పనులు చేపడతామని, కళలు కన్న ప్రజాప్రతినిధుల ఆశలు కళలుగానే మిగిలిపోతున్నాయి. సూర్యాపేట జిల్లాలో మొత్తం 475 పంచాయతీలకు తొలి విడత జరిగిన ఎన్నికల్లో 12 పంచాయతీలకు ఏకగ్రీవ నజరానానిధులు రావాల్సి ఉంది. అదేవిధంగా నల్గొండ జిల్లాలో 837 పంచాయతీలకు 120 గ్రామపంచాయతీలు ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయి. అలాగే0 యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలో గాను సుమారుగా 63 గ్రామపంచాయతీలు ఎన్నికలు జరిగాయి. ప్రభుత్వ నజరానా కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్నాయి.

## శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహాస్వామి దేవస్థానంలో టెండర్లు ప్రక్రియ విజయవంతం

**వలిగొండ, ప్రభాతవార్త :**

మండలంలోని వెంకటాపురం గ్రామంలో గల మత్స్యగిరి లక్ష్మీనరసింహాస్వామి దేవస్థానంలో బుధవారం నిర్వహించిన సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం పాట కార్యక్రమాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్.మోహన్‌బాబు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ .. శ్రీసత్యనారాయణస్వామి వ్రత సామాగ్రి అమ్ముకొను హక్కును అత్యధికంగా శెట్టి శ్రీనివాస్ రూ.7,07,777లకు, పూలు, పూలదండలు అమ్ముకొను హక్కునకు అత్యధికంగా శెట్టి శ్రీనివాస్ రూ.1,80,001లకు, నిత్యం దేవస్థానంనకు పూలు, పూలదండలు, పండ్లు సప్లై చేయుటకు ఒక రోజుకు రూ.1,480 చొప్పున జీ.సాయికిరణ్ టెండర్ హక్కును పొందడం జరిగిందని, బొమ్మలు, క్యాసెట్లు, మణిహారం అమ్ముకొను హక్కు, తలనీలాలు సమకూర్చుకొను హక్కు, వాహన పూజ సామాగ్రి అమ్ముకొను హక్కు, కొబ్బరి చిప్పలు



సేకరించుకొను హక్కు, కూల్‌డ్రింక్స్, హోటల్ నిర్వహణ హక్కు, కొబ్బరికాయలు అమ్ముకొను హక్కు, వాహనముల టోల్‌గేట్ వసూలు చేసుకొను హక్కు, ఫోటో స్టూడియో నిర్వహించుకొను హక్కు టెండర్‌లను వాయిదా చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ దేవాదాయ ధర్మదాయ శాఖ నల్లగొండ నిఖిల్, జూనియర్ అసిస్టెంట్, టెండర్ దారులు, గ్రామపెద్దలు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా వెంకటేష్

**రాజాపేట, ప్రభాతవార్త :**

యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు కటకం వెంకటేశంకు నియామక పత్రంను బుధవారం చిట్టిప్రోలు శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా అభినందించారు. జిల్లా అధ్యక్షుడు ధీరాందాసు ధనుంజయ, కార్యనిర్వాహక అధ్యక్షుడుగా తడక రమేష్, ప్రధాన కార్యదర్శిగా రాపోలు వీరమోహన్, ఉపాధ్యక్షుడిగా కటకం వెంకటేశం, కార్యదర్శిగా నల్ల అశోక్, సహాయ కార్య దర్శిగా చెన్న నర్సింహ గరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక చేయూత నందించిన నేతలు

**వలిగొండ, ప్రభాతవార్త :**



మండలంలోని సుంకిశాల గ్రామానికి చెందిన పెద్ద మేస్త్రీ పొలెపల్లి ఈశ్వర్ గుండెనొప్పితో మృతిచెందగా అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి కుటుంబసభ్యులను ఓదార్చి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.10వేల ఆర్థిక చేయూతనందించారు. ఈ కార్యక్రమంలో చెరువు శివయ్య, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఆరూర్ గ్రామానికి చెందిన పడిగెం పద్మ అనారోగ్యంతో మృతిచెందగా స్థానిక బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్ధన్‌రెడ్డి మృతురాలి పార్థివదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే పైళ్ళ ఫౌండేషన్ సౌజన్యంతో సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జక్కిడి శ్రీను, గొడుగు నర్సింహా, భాసాని శ్రీనివాస్, బత్తిని నగేష్, మహిపాల్, కళ్ళెం బాలశంకర్, రమేష్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత

**రాజాపేట, ప్రభాతవార్త :**



రాజాపేట మండలం రేణిగుంట గ్రామంలో నామాల మల్లయ్య ఎర్రగుంట శంకర్ మృతిచెందగా కుటుంబాలకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య సహకారంతో ఒక్కొక్కరికి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగరాములు, మలయ్య కులపెద్దలు పాల్గొన్నారు.

# ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలి

**మోత్కూరు, ప్రభాతవార్త :**



మోత్కూరు మున్సిపాలిటీ ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థులపై చేస్తున్న దోపిడిపై ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్ ఆదేశాల మేరకు ప్రైవేటు విద్యాసంస్థల ఆగడాలను అరికట్టాలని వారు చేస్తున్న ఫీజు దోపిడీలు పాఠ్యపుస్తకాలపై అధిక ధరలు వసూలు చేస్తున్న విషయాన్ని ఎంఈవో శ్రీధర్‌కు చరవాణి ద్వారా ఫిర్యాదు చేశారు. అనంతరం మోత్కూరు ఎంఈవో అందుబాటులో లేనందున ఆఫీసు కార్యాలయంలోని సిబ్బందికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్‌యూఐ కార్యదర్శి గనగాని నగేష్, ఎన్ఎస్‌యూఐ మండల నాయకులు నిమ్మల శ్రీనివాస్‌యాదవ్, ఎన్ఎస్‌యూఐ నాయకులు అలకుంట నర్సింహా, కాంగ్రెస్ నాయకులు కారుపోతుల వెంకన్నగౌడ్, గిరిగిరి మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే కేటిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయండి

## -బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్



మోత్కూరు, ప్రభాతవార్త :

నేడు అనగా గురువారం జరిగే సాయంత్రం 4 గంటలకు తిరుమలగిరిలో జరిగే కేటీఆర్ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మోత్కూరు మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ పిలుపునిచ్చారు. మోత్కూరు మండల మున్సిపాలిటీ నుండి అన్ని గ్రామాలలో అన్ని వార్డులలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యంగా మోత్కూరు మండల బీఆర్ఎస్ నాయకులకు తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ నుండి భారీగా ర్యాలీ బహిరంగ సభకు చేరుకోవాలని తెలియజేశారు.

# రాజాపేట ఎంఆర్సీ ఎదుట ఎన్ఎస్‌యూఐ ధర్నా

## -విద్యను వ్యాపారంగా చేసిన ప్రైవేటు స్కూల్‌లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



రాజాపేట, ప్రభాతవార్త :

రాజాపేటలోని ప్రైవేటు పాఠశాలల జులుం వ్యాపారంపై అధికారులు వెంటనే స్పందించి ఉక్కుపాదం మోపాలని, పిల్లల జీవితాలతో ఆటలాడుతూ తల్లిదండ్రులను ఆర్థికంగా నష్టపరుస్తూ ఇబ్బందులకు గురిచేస్తూ అవమాన పరుస్తున్న ప్రైవేటు పాఠశాల యాజమాన్యంపై ఉన్నతాధికారులు అందించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ఎమ్మార్సీ (మండల విద్యా వనరుల కేంద్రం0 ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నినాదాలు చేస్తూ వినతిపత్రం సమర్పించారు. చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాజాపేట మండలం ఎంఈవో ఆఫీసు వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి మూడవత్ రవీందర్‌నాయక్ పాల్గొని మాట్లాడుతూ .. యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలంలో ప్రైవేటు పాఠశాలల్లో రకరకాల ఫీజుల పేరు మీద యూనిఫార్మ్ పేరు మీద, పాఠ్యపస్తకాల పేరు మీద, నోట్ బుక్స్ పేరు మీద, ఇతర ఫీజులు, అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యహక్కు చట్టాన్ని కఠినంగా మఅలు చేయాలని, అఇన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులందరికి పాఠ్యపుస్తకాలు యూనిఫాం పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి మూడవత్ రవీందర్‌నాయక్, ఎన్ఎస్‌యూఐ నాయకులు భూక్యా శ్రీకాంత్, మూడవత్ దేవదాస్, భూక్యా ప్రవీణ్, మూడవత్ భూరో, భూక్యా భిక్షపతి, తదితరులు పాల్గొని రాజాపేట ఎంఈవోకు వినతిపత్రం సమర్పించారు.

# పీవైఎల్ జిల్లా, రాష్ట్ర మహాసభలను జయప్రదం



రాజాపేట, ప్రభాతవార్త :

ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) యాదాద్రి భువనగిరి జిల్లా 8వ మహాసభ జూన్ 30న భువనగిరి బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో ఉదయం 11 గంటలకు జరగనున్నాయని, యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పీవైఎల్ రాజాపేట మండల నాయకులు ఎట్టిగోకుల రంజిత్, మేక ఉపేందర్, దోమల పాండులు కోరారు. బుధవారం రాజాపేట మండలం కేంద్రంలో పీవైఎల్ జిల్లా, రాష్ట్ర సభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రంజిత్, ఉపేందర్, పాండులు మాట్లాడుతూ .. మెరుగైన సమాజం కోసం, దోపిడి వ్యవస్థ నిర్మూలన కోసం నిరంతరం కృషి చేయాల్సిన యువతరం, పాలకులు ప్రవేశపెట్టిన మద్యం, గంజాయి, గుట్కా అనేక బానిస అలవాట్లకు గురవుతున్నారని, ఫలితంగా పాలకులు తమ ప్రజా వ్యతిరేక విధానాలను పాలనను కొనసాగిస్తున్నారని అన్నారు. దీనికి విరుగుడుగా యువత అన్ని చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ పోరుదారిలో తమ ప్రయాణాన్ని సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఎల్‌వై శక్తి హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు రేగుశ్రీశైలం, కాకల్ల కనకయ్య, దోమల సిద్దులు, బుగ్గ నర్సింహులు, ఎమ్మె బాలరాజు, బుగ్గ కొమురయ్య, బైకరి భిక్షపతి, కొజిగ వీరయ్య, కాకల్ల మల్లేశ్‌లు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఏకాదశి మహాయజ్ఞం

కట్టంగూర్, జూన్ 28 ప్రభాతవార్త



మండలకేంద్రంలోని శ్రీలక్ష్మీనా రాయణ స్వామి దేవస్థానంలో ఏడాది పాటు ఏకాదశి మహా యజ్ఞాన్ని నిర్వహించుచున్నారు. ప్రతి ఏకాదశి రోజున యజ్ఞం నిర్వహించబడుతుంది. నేడు తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా అంకురార్పణ జరగనుంది. గురువారం ఉదయం 9 గంటలకు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి యజ్ఞం ప్రారంభమవుతుందని కట్టంగూర్ శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయ పూజారి రామడుగు శ్రీనివాసశర్మ వెల్లడించారు. ఈమేరకు ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తూ యజ్ఞంపై కూర్చునే ఆసక్తిగల భక్తులు ముందు రోజు సమాచారం అందించాలని, ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున భక్తులు హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# విజేతలకు బహుమతుల పంపిణీ

డిండి, జూన్ 28 ప్రభాతవార్త



భారతదేశం జి 20 కి ప్రాతినిధ్యం వహిస్తున్న నేపథ్యంలో పాఠశాల విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత ఉండాలనే సంకల్పంతో ఆర్‌బిఐ దేశ వ్యాప్తంగా ఎనమిది, తొమ్మిది,పదవ తరగతి విద్యార్థులకు ఫైనాన్షియల్ లీటరసీ అనే అంశంపై మండల స్థాయిలో జరిగిన క్విజ్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెరుకుపల్లి విద్యార్థులు రాము, నవ్యశ్రీ మొదటి బహుమతి సాధించారు. ఈసందర్భంగా విద్యార్థులను సాంఘిక ఉపాధ్యాయులు ధనమ్మ, ప్రభావతి లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంరెడ్డి ఉపాధ్యాయులు తిరుపతయ్య, జయరాజు, సృజన, రమాదేవి, వేణు, లాల్ సింగ్, లెనిన్ బాబు, రాహూఫ్, రవి అభినందించారు.

# టాలెంట్ టెస్ట్‌లో హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు టాలెంట్ టెస్ట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో ముధోల్ ఎస్బిఐ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్టులో పాఠశాలకు చెందిన ఆర్.గాయత్రి, పి.వినాయక్ అనే విద్యార్థులు ప్రథమస్థానంలో నిలిచారు. ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ ఎస్.గిరి రూ.5000 నగదుతోపాటు ప్రశంసాపత్రాన్ని అందించారు. టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభకనబర్చిన విద్యార్థులను, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రీడింగ్ రూమ్‌ను పరిశీలించిన జిల్లా గ్రంథాలయ కార్యదర్శి

ముధోల్, ప్రభాతవార్త :

ముధోల్ నియోజకవర్గ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన రీడింగ్ రూమ్ జిల్లా గ్రంథాలయ కార్యదర్శి లక్ష్మిరాజ్యం పరిశీలించారు. ఈ రీడింగ్ రూమ్‌లో న్యూస్ పేపర్స్, బుక్స్, ఫర్నీచర్ ఏర్పాటుచేసి యువత చదువుకోవడానికి వీలుగా అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఇందులో ముధోల్ మండల తహసిల్దార్ తుకారాం, ఎంపిడివో సురేష్‌బాబు, ఆర్ఐ నారాయణరావు, గ్రామ సర్పంచ్ రాజేంధర్ తదితరులు ఉన్నారు.

# పోషకవనంలో మొక్కలు నాటిన ఎంపిపి అట్ల మహిపాల్‌రెడ్డి

సారంగాపూర్, ప్రభాతవార్త :

సారగాపూర్ మండలంలోని అలూర్ గ్రామంలో బృహత్ పల్లె ప్రగతివనంలో, పోషక వనం ఏర్పాటుచేయడం జరిగిందని ఎంపిపి అట్ల మహిపాల్‌రెడ్డి తెలిపారు. పోషకవనంలో సేంద్రియ ఎరువులతో ఒక ఎకరం భూమలో కూరగాయలు పండించడానికి విత్తనాలు నాటారు. పాలకూర, మెంతికూర, చిక్కుడుకాయ, టమాట, గోపిపువ్వు, వంటి కూరగాయల విత్తనాలు నాటారు. ఈ సందర్భంగా ఎంపిపి అట్ల మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ సేంద్రియ ఎరువులతో పండించిన కూరగాయలను అంగన్‌వాడీ కేంద్రాలకు, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్తీ లేని నాణ్యమైనవి అందించేందుకు రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆదేశాల మేరకు పోషకవనం ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పాతని రాధా, ఎంపిడివో సరోజ, సంబంధిత సిబ్బంది, కూలీలు, నాయకులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన బిల్లులను వెంటనే విడుదల చేయాలి

కడెం, ప్రభాతవార్త :

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులనఉ విడుదల చేయాలని సిఐటియు నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ డిమాండ్ చేశారు. బుధవారం మధ్యాహ్నం నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద వారు మాట్లాడుతూ గత తొమ్మిది నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కారఇ్మకుల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో మధ్యాహ్న భోజన కారఇ్మకులు పాఠశాలల్లో భోజన నిర్వహణ కష్టంగా మారిందన్నారు. ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులను వెంటనే విడుదల చేయాలని కార్మికులకు పెరిగిన జీతాన్ని జూన్ మాసం నుంచి ఇంప్లిమెంట్ చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా మండల సర్వసభ్య సమావేశం

మఠంపల్లి జూన్ 28 ప్రభాతవార్త




ప్రతి మూడు నెలలకొకసారి మండల అభివృద్ధిపై జరిగే మండల సర్వసభ్య సమావేశం బుధవారం ఎంపిపి ముడావత్ పార్వతి అధ్యక్షతన ప్రశాంతంగా జరిగింది. వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరై తమ తమ ప్రగతి నివేదికలను చదివి వినిపిం చారు. ఈ సందర్భంగా ఎంపిపి ముడావత్ పార్వతి మాట్లాడుతూ మండల వ్యాప్తంగావ్యవసాయ పనులు ప్రారంభమవుతున్న సంద ర్భంగా రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కరెంటు సరఫరా విషయంలో అధికారులు చర్యలు తీసుకోవా లని, రైతులకు విత్తనాలు, ఎరువులు ఇబ్బంది లేకుండా సరిపడా సరఫరా జరిగే విధంగా వ్యవసాయాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగాఉత్సవాలు ఘనంగా జరిగేందుకు సహకరించిన వివిధ శాఖల అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఈనెల 30న అర్హులైన గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇచే ్చందుకు నిర్ణయం తీసుకోవడం పట్ల ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమె ్మల్యే శానంపూడి సైదిరెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గవ్యాప్తంగా రైతులకు వానాకాలం సీజన్‌లో వ్యవసాయ పనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా అధికారులు చూడాలని ఆయన కోరిన ట్లు ఆమె తెలిపారు. ఈ కార ్య క్రమంలో తహసిల్దార్ సాయగౌడ్, ఎంపిడివో జానకిరాములు, జడ్‌పిటిసి జగన్‌నా యక్, ఎంఈవో చ త్రునాయక్, ఏపివో ఉమ, మఠంపల్లి సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

నేరేడుచర్లటౌన్ జూన్ 28 ప్రభాతవార్త







నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ 23వ నూతన కార్యవర్గం ఈనెల 29న గురువారం స్థానిక ఎస్ఆర్ ఫ్రైడ్ ఫంక్షన్‌హాల్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు లయన్ ్ర క్లబ్ అధ్యక్షుడు ఎడవెల్లి సత్యనారా యణరెడ్డి తెలిపారు. అధ్యక్షునిగా చల్లా ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జిలకర రామస్వామి, కోశాధికారిగా లింగబోయిన రామకృష్ణతోపాటు కార్యవర్గ సభ్యుల ఎంపిక కాగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు.

## అర్హులైన ప్రతీ కుటుంబానికి దళితబంధు ఇవ్వాలి

కడెం, ప్రభాతవార్త :



అర్హులైన దళితులందరికీ దళితబంధు అందజేయాలని ఏఐసిసి రీసెర్చ్ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వినోద్‌నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం మధ్యాహ్నం నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద మండలంలోని పలు గ్రామాలకు చెందిన దళితులతో కలిసి దళితబంధు అప్లికేషన్ బారో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ గజానన్‌కు మండల దళితులతో కలిసి అప్లికేషన్ దరఖాస్తులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని దళితులందరికీ పార్టీలకతీతంగా దళితబంధు పథకం అందజేయాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు దుర్గాభవాని, మండల నాయకులు మల్లేష్ యాదవ్, వజీద్ రమేష్,

## పల్లె పల్లెకు బీజేపీ, గడప గడపకు జానుబాయి

కడెం, ప్రభాతవార్త :



పల్లె పల్లెకఉ బీజేపీ, గడప గడపకు జానుబాయి రమేష్ కార్యక్రమంతో పాటు బీజేపీ సంపర్క్ అభియాన్‌లో భాగంగా బుధవారం కడెంలో పార్టీ కార్యకర్తలతో, ప్రజలతో కలిసి నిర్వహించారు. పోస్టర్లను ఇంటింటికి అంటిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రజల కోసం చేస్తున్న ప్రగతిని వివరించారు. బీజేపీ ప్రభుత్వం చేసిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆమెతో పాటు జనరల్ సెక్రటరీ తలారి రాజేందర్, రైతు అధ్యక్షులు రాజేంధర్ హపావత్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ముక్కెర గంగాధర్, కోశాధికారి తిరుమలయ్య, నాయకులు రాజేశ్వర్ రెడ్డి, ఆశన్న, తదితరులు పాల్గొన్నారు.

## అవిశ్వాసంపై హైకోరు స్టే

ఖానాపూర్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేంధర్, వైస్ చైర్మెన్ ఖలీల్‌లపై కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం హైకోర్టు స్టే ఇచ్చింది అని ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేంధర్ విలేకర్ల సమావేశంలో అన్నారు. మున్సిపాలిటీలో అవినీతి జరిగిందని అంటున్న కౌన్సిలర్లు ఎక్కడ అవినీతి జరిగిందో, లిఖితపూర్వకంగా రాసి ఇస్తే చర్యలు తీసుకుంటామన్నారు. లిఖితపూర్వకంగా రాసి ఇవ్వకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడి, మా పరువుకు బంగం కలిగిస్తే పరువునష్టం దావా వేస్తామని అన్నారు. మున్సిపాలిటీ రెండు సంవత్సరాలు కరోనాతో నష్టపోయిందని, ఒక సంవత్సరం ఆరు నెలల నుంచి అభివృద్ధి జరుగుతుంటే, అవినీతి జరిగిందని అనడం సమంజసం కాదన్నారు. అవినీతి నిరూపించాలని విలేకర్ల సమావేశంలో అంకం రాజేంధర్ అన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణంలో లబ్దిదారులకు న్యాయం చేయాలి

### ఎంపిడివోకు వినతి

చింతపల్లి, 28జూన్, ప్రభాతవార్త:



చింతపల్లి మండలంలో స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణంలో అక్రమాలపై విచారణ జరిపి లబ్ధిదారులకు న్యాయం చేయాలని గురువారం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఎంపిడివోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో వివిద గ్రామాలలో మరుగుదొడ్ల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి, అందుకు కారకులైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారికి న్యాయం చేయాలని కోరారు. స్వచ్ఛభారత్ మిషన్‌లో మరుగుదొడ్లు నిర్మించుకుని బిల్లుల కోసం తిరుగుతున్న లబ్ధిదారుకులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఎల్లంకి అశోక్, గ్రామశాఖ అధ్యక్షుడు ఎల్లంకి చంద్రశేఖర్, పిల్లి వెంకన్న, వందనం ఆంజనేయులు, చెనమోని అంజయ్య, గోవిందు, శాంతయ్య, ఉప్పల యాదయ్య, గునుకుల రమేష్; మైనార్టీనాయకులు ఎండి. ఖాలేద్, నల్ల శంకర్, దాచేపల్లి మధు, ఎర్ర వెంకటయ్య, మాసని పెద్దయ్య, నల్లవెల్లి సంజీవ, అయితమోని ధన్‌రాజ్, పాషా, ఎస్‌కె. రంజాన్, కాంగ్రెస్ నాయకులు దూదిమెట్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పివి.నర్సింహారావు జయంతి

హుజూర్‌నగర్ జూన్ 28 ప్రభాతవార్త



కీ.శే. భారత మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి.నర్సింహారావు జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరాభవన్‌లో సీనియర్ నాయకులు బాచిమంచి గిరిబాబు అధ్యక్షతన నిర్వహించారు. పివి.నర్సింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డ్ మెంబర్ యరగాని నాగన్న, మాజీ మార్కెట్ చైర్మన్ సాముల శివారెడ్డి, మాజీ జడ్‌పిటిసి గల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పివి.నర్సింహారావు భారతదేశంలో భూ సంస్కరణలకు అనుగుణంగా తన భూమిని పేదలకు పంపిణీ చేసి నెహ్రూ, ఇందిరాగాంధీ ఆలోచనలు అమలు చేయడంలో పివి పాత్ర శ్లాఘనీయమని, బహుభాషా కోవిదునిగా, మైనార్టీ ప్రభుత్వాన్ని నడుపుతూ ఆర్థిక సంస్కరణలతో భారతదేశాన్ని ముందు వరుసలో ఉంచాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జక్కుల మల్లయ్య, ముశం సత్యనారాయణ, సమ్మెట సుబ్బరాజు, కోల మట్టయ్య, బెల్లంకొండ గురవయ్య, చింతకాయల రాము, బంటు సైదులు, ఇట్టిమళ్ల బెంజిమన్, కస్తాల సైదులు, పోతనబోయిన రామ్మూర్తి, రెడపంగు రాము, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సృజనాత్మకతను పరీక్షించేందుకు మంచివేదిక



### భావిశాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు చక్కటి అవకాశం
### ఇన్‌స్పైర్ మానక్ పోటీలకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రభాతవార్త-నల్లగొండ :** పాఠశాల స్థాయిలోనే విద్యార్థులను శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ వైజ్ఞానిక పోటీలు నిర్వహిస్తోంది. ఏటా నిర్వహించే పోటీల్లో పిల్లలు సామాజిక అంశాలనే పరిశోధన రంగాలుగా ఎంచుకొని కొత్త ఆలోచన నమూనాలు రూపొందించి అదరగొడుతున్నారు. ఈ విద్యాసంవత్సరానికి సంబంధించి కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఇన్‌స్పైర్ మానక్ పోటీలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఇందుకు ఆగస్టు 31గడువుగా విధించారు. రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ నిపుణులు మంగళవారం వీడియో కాన్ఫరెన్సులో ఉపాధ్యాయులు, విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ప్రతి పాఠశాల నుంచి అయిదు నమూనాలు పంపేలా ప్రోత్సహించాలని సూచించారు.

**దరఖాస్తు ఇలా..**

జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు పోటీల్లో పాల్గొనేందుకు అవకాశం కల్పించారు. **డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఇన్‌స్పైర్‌అవార్డ్స్.డిఎస్‌టి.గౌ. ఇన్** వెబ్‌సైట్‌లోకి వెళ్లి విద్యార్థి పేరు, తరగతి, పాఠశాల, యూడైస్, ఆధార్, బ్యాంకు ఖాతా తదితర వివరాలతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. పరిశోధన నమూనాకు సంబంధించి సంక్షిప్తంగా ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేయాలి. ప్రతి పాఠశాల నుంచి అయిదు నమూనాలు పంపవచ్చు. ఆన్‌లైన్‌లో ఆవిష్కరణ నమూనాలను పరిశీలిస్తారు. వీటిలో ఉత్తమ పరిశోధన నమూనాలను ఎంపిక చేస్తారు. అనంతరం సదరు విద్యార్థి ఖాతాలో రూ.10వేల నగదు జమ అవుతుంది. ఈసొమ్ము పరిశోధనకు అవసరమైన పరికరాల కొనుగోలుకు ఉపయోగపడుతుంది.

**పరి'శోధన'లో వెనుకబాటు...**

సృజనాత్మకతను వెలికితీసేందుకు నిర్వహిస్తున్న వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు ఆశించిన స్థాయిలో ప్రతిభ చూపలేకపోతున్నారు. దరఖాస్తు చేసుకోవడానికి విద్యార్థుల నుంచి స్పందన అంతంతమాత్రంగానే కనిపిస్తోంది. ప్రతి సంవత్సరం నాణ్యమైన పరిశోధనలు రూపొందించడంలో విద్యార్థులు తడబడుతున్నారు. ఈసంవత్సరానికి గత వేసవి సెలవుల్లోనే దరఖాస్తుకు అవకాశం ఇచ్చారు. పిల్లల ఆలోచనలకు అనుగుణంగా ఉపాధ్యాయులు ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.

**విద్యార్థులకు చక్కటి వేదిక..**

విదాయర్థులు సృజనాత్మకతను పరీక్షించేందుకు ఇదో మంచి వేదిక. భావి శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు చక్కటి అవకాశం. ఆలోచింపజేసే ఆవిష్కరణలను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి. ప్రతి పాఠశాల నుంచి అయిదులోపు నమూనాలు ఆన్‌లైన్‌లో నివేదించేందుకు చొరవ తీసుకుంటాం.

# నూతన ఎస్ఐగా బాధ్యతల స్వీకరణ



**అడ్డగూడూర్ 28 ప్రభాతవార్త :** అడ్డగూడూరు మండల నూతన ఎస్ఐగా డి.నాగరాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మల్కాజ్‌గిరి పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేన ఎస్ఐ ఉదయ్‌కిరణ్ యాదగిరిగుట్టకు బదిలీ అయ్యారు. నూతన ఎస్ఐ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు. అనంతరం నూతన ఎస్ఐ నాగరాజును బిఆర్ఎస్ మండల నాయకులు మెట్టు భాస్కర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు.

# సైనిక డిగ్రీ కళాశాల విద్యార్థులకు సన్మానము

బీబీనగర్, జూన్ 28 ప్రభాతవార్త




బీబీనగర్ సమీపంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా సైనిక శిక్షణ కళాశాలలోని విద్యార్థులు జి.స్పందన, ఎ.ధరణిలను సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి కొప్పుల ఈశ్వర్, అచ్చంపేట ఎమ్మెల్యే బాలరాజు, గురుకుల విద్యాలయ సంస్థల కార్యదర్శి రోనాడ్ ్డ రోజ్‌లు హైద్రాబాద్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సన్మానించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థలోని ఉన్నత విద్య విభాగం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 30 డిగ్రీ కళాశాలల్లో అత్యంత ప్రతిభ కనపర్చిన విద్యార్థుల కొరకు బేగంపేటలోని ఐఎఎస్ ఆఫీసర్స ్ల క్లబ్స్‌లో విజయోత్సవాలు నిర్వహించింది. అందులో భాగంగా ప్రతిష్టాత్మకమైన ఐదు ఐఐఎంలల్లో ఎంబిఎ సీటు సంపాదించి చేరిన సైనిక కళాశాల విద్యార్థినీ జి.ప్రతిభను, ఏపియులో ఎంఎ డెవలప్‌మెంట్‌లో సీటు సంపాదించిన ఏ. ధరణిలను సన్మానించారు. ఈ విద్యార్థులకు వారి పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి అయ్యేంత వరకు వసరమైన ఖర్చులను తాము ఏర్పాటు చేస్తామని తెలిపారు. స్మార్త సంస్థకు కళాశాల ప్రిన్సిపల్ డా॥రామక పాండురంగ శర్మ ఈ కార్యక్రమంలో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార ్యక్రమంలో పాల్గొన్న కళాశాల కేరీర్ గైడెన్స్ కో-ఆర్డినేటర్ ఎన్.పావని మాట్లాడుతూ తమ కళాశాలలోని విద్యార్థులు వివిధ రంగాల్లో కనపరుస్తున్న ప్రతిఫలం గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ కార్పోరేట్ సంస్థల ప్రతినిధులు విద్యార్థుల ప్రతిభను కొనియాడాడమే కాకుండా వీరి చదువుకు అయ్యే ఖర్చును కొంత తాము భరిస్తామన్నారు. పేద విద్యార్థుల అభివృద్ధి కోసం వివిధ కార్యక్రమాలను రూపొందిస్తున్న కార్యదర్శి రోనాల్డ్ రాస్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

# రాష్ట్ర సంపదను ప్రజలకు అందకుండా పాలకులు దోచుకుంటున్నారు: భట్టి విక్రమార్క



**మోతె, జూన్ 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సంపదను అందకుండా పాలకులు దోచుకుంటారని కాంగ్రెస్ పార్టీ శాసనసభ పక్షనేత భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం మోతె మండల కేంద్రం నుండి కొనసాగిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో మండల ప్రజలు, రైతులు నిరుద్యోగులు, మహిళలతో, ఏకమై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబంతో పాటు బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు సంపదని దోచుకుంటున్నారని అన్నారు. రైతుబంధు పేరుతో వేల ఎకరాలు ఉన్న భూస్వామ్యు కుటుంబాలు కోటీశ్వరులు అవుతున్నారని అన్నారు. దళితులకు మూడెకరాలు భూమి ఇస్తామని చెప్పి భూములను లాక్కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తామని సీఎం రెండు దపాలుగా దళితులను మోసం చేసి కుటుంబ పాలన చేస్తున్నారన్నారు. దరణి పేరుతో తెలంగాణ ప్రభుత్వం రైతుల భూములన్ని లాక్కుంటుందని అన్నారు. మేము అధికారంలోకి వస్తే ఉమ్మడి నల్గొండ జిల్లాలో పెండింగ్ ఉన్న జలయజ్ఞం ప్రాజెక్టులన్ని పూర్తిచేస్తామని, ఎస్ఎల్‌బిసీ టన్నెల్ స్వరంగం పూర్తిచేసి నల్గొండ జిల్లాకు నీల్లు అందిస్తామని అన్నారు. సాగర్ ఎడమ కాలువ ద్వారా నీటిని చివరి ఆయకట్టు వరకు అందిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి నెలకు 4000 రూపాయలు అందిస్తామన్నారు. రైతులకుక ఏకకాలంలో రెండు లక్షల రూపాయలను రుణమాఫీ చేస్తామన్నారు. కౌలు రైతులకు కూడా రైతుబంధు అందిస్తామని అన్నారు. ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామన్నారు. మహిళా పొదుపు సంఘాలకు బ్యాంకు రుణాలు అందిస్తామని పావుల వడ్డీ రుణాలను సకాలంలో అందిస్తామన్నారు. కుటుంబంలో మహిళలకు గ్యాస్ సిలిండర్‌ను 500 రూపాయలకు అందిస్తామనానరు. కోదాడ నియోజకవర్గం నుంచి ఖమ్మం జిల్లాలోకి పాదయాత్ర ప్రవేశించింది. ఖమ్మం జిల్లా నాయకులు పెద్ద ఎత్తున బట్టికి స్వాగతం పలికారు. భట్టి విక్రమార్క వెంట కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి వర్యులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, మోతె మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి, మాజీ జెడ్‌పీటీసీ మాత్రు నాయక్, సామ చిన వెంకట్‌రెడ్డి, ముదిరెడ్డి మదుసుదన్‌రెడ్డి, రాంపురం తండా సర్పంచ్ ఆంగోత్ నాగునాయక్, మామిళ్లగూడెం సర్పంచ్ చెరుపల్లి యల్లయ్య, హుస్సేన్ బాద్ సర్పంచ్ ఆంద్రరెడ్డి, ఎంపీటీసీ లలితా బాస్కర్, రామాచారి, చిరంజీవి, కరుణాకర్‌రెడ్డి, తండు సంజీవ, లింగయ్య, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ భవన నిర్మాణాలను 3 నెలల్లో పూర్తి చేయాలి

### -అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**భువనగిరి ప్రభాతవార్త:** జిల్లాలో నూతనంగా మంజూరైన 113 గ్రామపంచాతీ భవనముల నిర్మాణాలను మూడు నెలలలోపు పూర్తి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ పంచాయతీ రాజ్ ఇంజనీర్లను ఆదేశించారు. బుధవాం కాన్ఫరెన్స్ హాల్లో ఆయన అధికారులతో మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 421 గ్రామపంచాయతీలకు గాను భవనాలు లేని 113 గ్రామపంచాయతీలకు కొత్తగా భవనాలు మంజూరయ్యాయని, వీటి పనులను వెంటనే చేపట్టి మూడు నెలల్లోపు పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఇంజనీర్లను ఆదేశించారు. ఉపాధి హామీ పనుల క్రింద 84, ఎస్‌డిఎఫ్ కింద 24, ఆర్‌జిఎస్ఏవై కింద 5 గ్రామపంచాయతీ భవనాలు పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి సునంద, పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# వార్త కథనానికి స్పందన

### ఎట్టకేలకు ఇంచార్జి ఎస్ఐగా పసుపులేటి మధునాయుడు

**పెన్‌పహాడ్, జూన్ 28, ప్రబాతవార్త:** ఇటీవల వార్త దిన పత్రికలో మండల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా పోస్ట్ ఖాళీ అని వచ్చిన కథనానికి స్పందించిన పోలీస్ ఉన్నతాధికారులు ఎట్టకేలకు పెన్‌పహాడ్ పోలీస్ స్టేషన్ ఇంచార్జిగా చివ్వెంల మండల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ పసుపులేటి మదు నాయుడును ఇంచార్జి ఎస్ఐగా బుధవారం ఉత్తర్వులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ పదవి బాద్యతలు చేపట్టి మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలను కాపాడేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. గతంలో ఇక్కడ బాద్యతలు నిర్వహించిన ఎస్ఐ బత్తిని శ్రీకాంత్‌గౌడ్ గత నెలలో కేతేపల్లి మండలానికి బదిలీపై వెళ్లారు. పెన్‌పహాడ్‌లో ఎస్ఐ పోస్టింగ్ కోసం నలుగురు, ఐదుగురు ఎస్ఐలు పోటీ పడగా ప్రస్తుతం ఇంచార్జిగా మాత్రమే బాద్యతలు చేపట్టిన ఎస్ఐ పసుపులేటి మధునాయుడు ఇంచార్జిగానే ఉంటారా ఏరొకరు వస్తారా పూర్తి బాద్యతలు ఇతనికే ఇస్తారా వేసి చూడాల్సిందే నూతనంగా ఇంచార్జి బాద్యతలు చేపట్టిన ఎస్ఐకి సిబ్బంది అభినందనలు తెలిపారు.

